


నిష్పక్షపాత వార్తల నిజరూపం
# నేటిధాత్రి®
తెలుగు వార్త పత్రిక
21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

ఆదివారం 08-03-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 291 రూ॥ 6.00


ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి exclusive

# మూసీ ప్రాజెక్టుపై మాటల యుద్ధం





- ఈ కారణంగానే ప్రాజెక్టు ఖర్చు పెరిగింది: ప్రభుత్వం
- బీఆర్ఎస్ ప్రణాళిక నీటిశుద్ధి, కొన్ని ప్రాంతాల సుందరీకరణకే పరిమితం
- ప్రపంచ స్థాయి రివర్‌బెడ్‌గా మార్చేందుకు కాంగ్రెస్ ప్రణాళిక
- కేంద్ర జలసంఘం నిబంధనల ప్రకారం బఫర్‌జోన్ 50 మీటర్లు తప్పనిసరి
- వరదలనుంచి రక్షణకు ఇది అవసరం








- ఆ పరిధిలో వున్న ఇళ్లను తొలగించాల్సి వచ్చినా తప్పదు
- స్పష్టం చేస్తున్న నిబంధనలు
- పునరావాస ప్యాకేజీతో ప్రభుత్వం ముందుకు
- బాధితులతో చర్చించకుండా ముందుకెళ్లడమేంటన్నది విమర్శకుల వాదన
- 10 నుంచి 15వేల ఇళ్లకు తొలగింపు గండం




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888




Representative images



**హైదరాబాద్, నేటిధాత్రి:**
ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మూసీ పునరుద్ధరణ ప్రాజెక్టు మొత్తం వివాదాల్లో చిక్కుకుంది. ముఖ్యంగా ఈ ప్రాజెక్టు పేరుతో పేదల ఇళ్లను బుల్డోజర్లతో కూలగొడుతూ వారికి నిలువ నీడ లేకుండా చేస్తున్నదని ఆరోపించడమే కాదు "మూసీ దండి మార్చ్" వంటి ర్యాలీలతో ప్రభుత్వాన్ని ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. ముఖ్యంగా ఈ ప్రాజెక్టును కేవలం రూ.16800 కోట్లతో పూర్తి చేసేవిధంగా ప్రణాళికలు రచించామని, పేదల ఇళ్లను కూల్చే పరిస్థితే ఉత్పన్నం కాకుండా మొత్తం మూసీనది ప్రక్షాళన కార్యక్రమం చేపట్టామని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. మూసీ సుందరీకరణకు పేదల ఇళ్లు కూలగొట్టాల్సిన అవసరం లేదన్నది హరీష్‌రావు, కేటీఆర్‌ల వాదన. కేవలం రూ.15వేలనుంచి రూ.16వేల లోపు ఖర్చుతో పూర్తయ్యే ప్రాజెక్టు వ్యయాన్ని ఏకంగా రూ.1.5లక్షలకు పెంచేసిన రేవంత్ ప్రభుత్వం అక్రమాలకు పాల్పడుతున్నదనేది వారి వాదన.

నిజానికి ఈ మూసీ రివర్ ప్రాజెక్టు పొడవు 55 కిలోమీటర్లు. గండిపేట నుంచి గౌరెల్లి వరకు 14 మండలాలు, 46 గ్రామాల పరిధిలో విస్తరించిన కారిడార్ ఇది. ప్రాజెక్టు తొలిదశలో ఉస్మాన్ సాగర్, హిమయత్‌సాగర్ రిజర్వాయర్ల నుంచి బాపుఘాట్ వరకు మొత్తం 21 కిలోమీటర్ల పరిధిలో ప్రాజెక్టు పనులు చేపడతారు. ప్రస్తుత ప్రభుత్వం మొదట్లో రూ.58వేల కోట్ల అంచనాలతో ఈ మొత్తం ప్రాజెక్టును మొదలుపెట్టినప్పటికీ, అంతర్‌సిటీ మౌలిక సదుపాయాలు, మెట్రోరైల్‌విస్తరణ వంటివి కూడా జతచేయడంతో ప్రాజెక్టు ఖర్చు ఏకంగా రూ.1.5లక్షల కోట్లకు చేరింది. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రధానంగా మూసీనది నీటిని ప్రక్షాళన చేయడానికి ప్రాధాన్య తనిచ్చింది. ఇందుకోసం 31 సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లను నిర్మించి నీటిని శుద్ధి చేయడం తర్వాత గోదావరి జలాలను మూసీలోకి తరలించడం ద్వారా దీన్ని ఒక జీవనదిగా మార్చాలన్న ఉద్దే శంతో ముందుకెళ్లింది. ఈ సీవేజ్ ప్లాంట్లతో నగరాలనుంచి విడుదలవుతున్న 1200 ఎంఎల్‌డీ నీటిని శుద్ధి చేయవచ్చునని బీఆర్ఎస్ నేత కేటీఆర్ చెబుతున్నారు. 57.5 కిలోమీటర్ల పొడవునా నదికి ఇరువైపులా గోడలను నిర్మించడం ద్వారా వరదలను నివారించవచ్చున్నది ఆయన వాదన.

ఇందుకు ఉదాహరణగా నాగోల్ నుంచి ఉప్పల్ భగాయత్ వరకు 5 కిలోమీటర్ల మేర ఇళ్లు కూలగొట్టకుండానే తాము అభివృద్ధి చేసిన ప్రాంతాన్ని చూపుతున్నారు. అందువల్ల ఇళ్లు కూలగొట్ట కుండానే, మూసీనది పర్యావరణ వ్యవస్థను శుద్ధి చేయడం లక్ష్యంగా తమ ప్రణాళిక కొనసాగిం దని బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారు. ఇందులో భాగంగానే స్ట్రాటిజిక్ నాలా డెవలప్‌మెంట్ ప్రాజెక్టు (ఎస్ఎన్‌డీపీ)కింద డ్రైనేజీ, వరద నిర్వహణపై బీఆర్ఎస్ ప్రభుత్వం తొలిదశలో దృష్టి కేంద్రీకరించడం వల్ల బుల్డోజర్‌లకు పనిచెప్పాల్సిన అవసరం రాలేదు. కాగా సింగపూర్‌కు చెందిన మె యిన్‌హార్దత్ కన్సార్టియమ్‌ను ఈ ప్రాజెక్టు డిపీఆర్, మాస్టర్ ప్లాన్ తయారుచేయడానికి నియమించడాన్ని బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. ఇతరదేశాల్లో ఆర్థిక అవకతవకలు పాల్పడిన ఆరోపణలతో పాటు, లీగల్ సమస్యలను కూడా ఎదుర్కొంటున్న ఈ కంపెనీకి మాస్టర్‌ప్లాన్, డీపీఆర్ పనులు అప్పగించడమేంటని బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఆక్షేపిస్తున్నారు.

ఈ ప్రాజెక్టు కింద మరో వివాదమేంటంటే బఫర్‌జోన్ పరిధిలో పదివేల నుంచి పదిహేనువేల నిర్మాణాలను కూలగొట్టాలని నిర్ణయించడం నిత్య నిరసనలకు దారితీసింది. దశాబ్దాల తరబడి ఇ క్కడ నివసిస్తూ ఎప్పటికప్పుడు పన్నులు చెల్లిస్తూ వస్తున్న తాము ఇళ్లను కోల్పోవాల్సి వస్తుందన్న భయం ఈ ప్రాంత వాసుల్లో నెలకొంది. తగిన పరిహారం, ప్రత్యామ్నాయాలను చూపకుండానే ప్రభుత్వం తమను నిరాశ్రయులను చేస్తుందన్న భయం వీరి ఆందోళనకు, ప్రభుత్వ వ్యతిరేకతకు కారణం. అదీకాకుండా డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు (డీపీఆర్) లేదా ప్రజల పునరావాస పాలసీని ప్రకటించకుండానే, అధికార్లు కూలగొట్టాల్సిన ఇళ్లకు మార్కింగ్‌లు వేయడంతో, ప్రభుత్వం ఈ విషయంలో పారదర్శకంగా వ్యవహరించడంలేదన్న అభిప్రాయం ఈ ప్రాంత వాసుల్లో నాటుకుపోయింది. ఈ ప్రాజెక్టు కింద ఇళ్లు కోల్పోయే పేదలకు డబుల్ బెడ్‌రూమ్‌ల ఇళ్ల వసతి కల్పిస్తామని చెబుతోంది. అసలు విధానానికి తుదిరూపం ఇవ్వకుండా, బాధిత కుటుంబాలతో చర్చించకుం డా ప్రభుత్వం ఏవిధంగా ముందుకెళుతుందని విమర్శకులు లేవనెత్తుతున్న ప్రశ్న.

ప్రభుత్వం మూసీ నది ఒడ్డున బాపూ ఘాట్ వద్ద "గాంధీ సరోవర్"ను అభివృద్ధి చేయాలని చూస్తున్నది. దీనివల్ల ఈ ప్రాంతంలో ఇళ్లు కోల్పోతున్నవారికి సమగ్ర పునరావాస చర్యలు చేపడతా మని ప్రభుత్వం హామీ ఇస్తోంది. ఇందులో భాగంగా ఈ మూసీనది ప్రాజెక్టు కింద ఇళ్లు కోల్పో యే పేదలకోసం సుమారు 16వేల ఇందిరమ్మ ఇళ్ల (2బీహెచ్‌కే) యూనిట్లను కేటాయించింది. వీరిలో రివర్‌బెడ్‌లో ఇళ్లు నిర్మించుకున్నవారికి ప్రభుత్వం మానవతా సహాయంగా ఈ చర్య చేప ట్టింది. అయితే బఫర్ జోన్‌లలో నివాసం వుండేవారు "ఆర్ఎఫ్‌సీటీఎల్ఏఆర్ఆర్ చట్టం-2013" కింద నష్టపరిహారానికి అర్హులు. భూమి మార్కెట్ విలువతో పాటు, ఇంటి నిర్మాణ విలువను కూడా నిర్ణయించి ఆ మొత్తం చెల్లిస్తారు. ఇక ఎటువంటి పట్టాలు లేని భూముల్లో ఇళ్లు నిర్మించుకున్నవారికి ఇందిరమ్మ ఇళ్ల (2బీహెచ్‌కే) కేటాయింపు వుంటుంది. ఇక రివర్‌బెడ్‌లో నివసించే కుటుంబాలు తరలి వెళ్లడానికి వన్‌టైమ్ సెటిల్‌మెంట్ కింద రూ.25వేలు ప్రభుత్వం చెల్లిస్తుంది. అంతేకాదు ఈవిధంగా తరలించిన వారి జీవనోపాధి, వారి పిల్లలను సమీప స్కూళ్లలో ప్రవేశాలకు ప్రభుత్వం హామీ ఇస్తోంది. ఇక మధు పార్క్‌రిట్జ్ వంటి మధ్యతరగతి ప్రజలు నివాసముండే అపార్ట్‌మెంట్‌లకు రూ.80లక్షల నగదు పరిహారం లేదా ప్రభుత్వం గుర్తించిన 11 గేటెడ్ కమ్యూనిటీల్లో అపార్ట్‌మెంట్‌ను ఎంచుకోవచ్చు. ఈ రెండు ఐచ్ఛికాల్లో ఏదో ఒకదాన్ని అపార్ట్‌మెంట్ వాసులు ఎంచుకోవాల్సి వుంటుంది.

ఇక మూసీ ప్రాజెక్టు తొలిదశలో 300 ఎకరాల్లో బాపు ఘాట్‌ను ప్రపంచ స్థాయి ఎక్స్‌పర్‌మెంటల్ కేంద్రంగా అభివృద్ధి చేస్తారు. ఇక్కడ 123 అడుగుల ఎత్తయిన గాంధీ విగ్రహాన్ని నెలకొల్పుతారు. ఇప్పటివరకు పాట్నాలో నిర్మించిన 72 అడుగల ఎత్తయిన విగ్రహం దేశంలోనే ఎత్తయినది గా పరిగణిస్తున్నారు. కాగా ఇక్కడ నిర్మించబోయేదీ దాన్ని అధిగమించనుంది. ఇక్కడే గాంధీ ఫి లాసఫీ, ఆయన సిద్ధాంతాలకు సంబంధించిన పుస్తకాలతో కూడిన అతిపెద్ద నేషనల్ మ్యూజి యంను నెలకొల్పుతారు. స్థానిక సంప్రదాయ చేనేత వస్త్రాలను ప్రోత్సహించేందుకు వీలుగా ఒక హ్యాండ్లూమ్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తారు. నగరాన్ని వీక్షించేందుకు "లండన్ ఐ స్టైల్ వీల్"ను ఏర్పాటు చేయనున్నారు. ధ్యాన కార్యక్రమాల నిర్వహణకు మెడిటేషన్ విలేజ్‌ను ఏర్పాటు చేస్తారు. బాపు ఘాట్ వద్ద బ్రిడ్జ్ కమ్ బ్యారేజ్ నిర్మాణం చేపడతారు. ఇక్కడినుంచి దిగువకు ఫిల్టర్‌చేసి శుద్ధి చేసిన నీటినే దిగువకు వదిలేవిధంగా ఈ నిర్మాణం వుంటుంది.

తాము ఇళ్లను కూలగొట్టే అవసరం లేకుండానే మూసీనది ప్రక్షాలన చేయవచ్చునని బీఆర్ఎస్ నేతలు చేస్తున్న వాదనకు సమాధానంగా, 2020 నాటి వరదల విధ్వంసం పునరావృతం కాకుండాచూడాలంటే, బీఆర్ఎస్ చేపట్టిన కార్యక్రమం సరిపోదని, మరింత విస్తరించాల్సిన అవసరం వున్నదని పట్టణ నిపుణులు, అధికార్లు చెబుతున్నారు. అంతేకాదు దీర్ఘకాలంలో నగర భద్రతకు బీఆర్ఎస్ ప్రణాళిక సరిపోదని వారు స్పష్టం చేస్తున్నారు. కేవలం నదినీటిని శుభ్రం చేస్తే సరిపోదు. నదీ ప్రవాహానికి తగినంత ప్రదేశం వుండాలి. నదీప్రాంతం ఆక్రమణలకు గురికావడం వల్లనీటి ప్రవాహ మార్గానికి అడ్డంకులు ఏర్పడి చుట్టుపక్కల నగర ప్రాంతాలకు ముంపునకు గుర య్యాయన్న సంగతిని వారు 2020 వరదలను ప్రస్తావిస్తూ వివరిస్తున్నారు. మరి బీఆర్ఎస్ ప్రభుత్వం 2017లో ఈప్రాజెక్టును మొదలు పెడితే ఇంతవరకు 31 సీవేజ్ ప్లాంట్ల నిర్మాణం, నదిలో అతిపెద్ద ఆక్రమణల తొలగింపు వంటివి పూర్తికాలేదన్న సంగతిని గుర్తుచేస్తున్నారు. అంతేకాదు సెంట్రల్ వాటర్ కమిషన్ నిబంధనల ప్రకారం ఒక నదికి 50మీటర్ల బఫర్ జోన్ వుండాలి. వర దలనుంచి రక్షణకు ఈ బఫర్‌జోన్ తప్పనిసరి. ఇందుకోసం ఆయా ప్రదేశాల్లో ఇళ్లు నిర్మించుకు న్నవారిని అక్కడినుంచి వేరే ప్రదేశానికి తరలించాల్సి వచ్చినా దీన్ని అమలు చేయాల్సిందేనని బఫర్ జోన్ ప్రమాణాలు స్పష్టం చేస్తున్నాయి. కాగా నీటిశుద్ధి, కొన్ని ప్రాంతాల సుందరీకరణ వంటి పరిమిత పనులకు బీఆర్ఎస్ ప్రణాళిక సరిపోతుంది. కానీ ప్రపంచ స్థాయి రివర్‌ఫ్రంట్‌ను రూపొందించేందుకు పై ప్రణాళిక సరిపోదని, సమగ్రమైన రీతిలో వ్యూహాత్మక ప్రణాళిక అవసరమని ప్రభుత్వం చెబుతున్నది.


"నేటిధాత్రి" 21వ వసంతపు తోరణం
చరిత్రను చెప్పాలన్నా, ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"
"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "20 మైలు రాళ్ళు" దాటుకొని ముందుకు సాగుతూ, తెలుగు రాష్ట్రాల గుండెను వినుపుకొని, తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ "21 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.
"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన, అందిస్తున్న సహాయ, సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....
21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం
మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444
మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999



నిజాయితీయైన వార్తల నిలయం

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం



ఆదివారం 08-03-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 291 రూ॥ 6.00


# “ఫామ్ ల్యాండ్”లు.. రెవెన్యూ “అధికారుల లీలలు”?

ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి exclusive




## పొంగులేటి” ఆదేశాలు బేఖాతర్ చేస్తున్న తహసీల్దార్లు?


### ఆ తహసీల్దార్ చేస్తున్న “ఫామ్ రిజిస్ట్రేషన్” లపై “విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్” విచారణ నిర్వహించాలి?

- ఫామ్ ల్యాండ్ లపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఎంత చైతన్యపరిచిన అధికారులకు మాత్రం చీమకుట్టినట్టు కూడా లేదు?
- ప్రభుత్వ ఆదాయం నిల్ అధికారుల జేబులు ఫుల్?
- పంచాయతీరాజ్ ఆక్ట్ ను తుంగలో తొక్కుతున్న తహసీల్దార్లు?
- గజాలలో అమ్మకాలు గుంటలలో రిజిస్ట్రేషన్లు?
- ఆదాయానికి మించిన ఆస్తుల్లో అగ్రజుడు?



## త్వరలో మీ “నేటిధాత్రి”లో ఎక్స్‌క్లూసివ్ గా








# మహిళల రక్షణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి

- వారి కోసం ఎన్నో చట్టాలు తెచ్చాం
- ఆర్థిక స్వావలంబన కోసం అనేక పథకాలు అమలు
- మహిళా వేధింపులను నిలదీసే సమాజం రావాలి
- స్టాండ్ విత్ హర్ కార్యక్రమంలో సీఎం రేవంత్

హైదరాబాద్, నేటిధాత్రి:

మహిళల రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. జేఎన్‌టీయూ ఆడిటోరియంలో ’స్టాండ్ విత్ హర్’ కార్యక్రమంలో సీఎం రేవంత్ పాల్గొన్నారు. మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు తీసుకొస్తున్నాం. వారు ఆర్థికంగా బలపడాలనే ఆలోచనతోనే మహిళాశక్తి పథకం తీసుకొచ్చాం. మహిళలపై ప్రభుత్వానికి సంపూర్ణ విశ్వాసం ఉంది. వారి ప్రాధాన్యం గుర్తించి పార్టీలో పదవులు ఇస్తున్నాం. ఆర్టీసీలో వెయ్యి బస్సులకు మహిళలే యజమానులు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తోంది. సోషల్ మీడియాలో మహిళలను వేధించే ఘటనలు తాజాగా పెరుగుతున్నాయి. వాటిని కట్టడి చేయాల్సి ఉందని అన్నారు. ఈ సందర్భహంగా మహిళలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ’స్టాండ్ విత్ హర్’ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. మహిళా దినోత్సవం జరుపుకుంటేనే బాధ్యత తీరిపోయినట్టు కాదన్నారు. మహిళా నాయకత్వం నుంచి వచ్చిన పార్టీ ద్వారా రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. మహిళలను శక్తితో పోలుస్తామని.. కుటుంబ గౌరవాన్ని కూడా మహిళలతో పోలుస్తామని సీఎం తెలిపారు. మహిళలకు వేధింపులు.. పట్టణాలు, కాలేజీలు, పబ్లిక్ ప్రాంతాలకు మాత్రమే పరిమితం కాలేదని.. సోషల్ మీడియాలో మహిళలు ఎక్కువగా వేధింపులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ’మనల్ని మనం సవరించుకొని మహిళల పట్ల మన బాధ్యతల్ని నెరవేర్చాలని సీఎం సూచించారు. మహిళల రక్షణ కోసం చట్టాలు చేస్తే బాధ్యత తీరిపోయిందని అనుకోవడం తప్పని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల కేటాయింపులు, రేషన్ కార్డులు అన్నీ మహిళల పేర్లమీద ఇస్తోందన్నారు. తెలంగాణలో స్వయం సహాయక సంఘాల మహిళలకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసి విద్యుత్ శాఖకు అమ్మే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందని తెలిపారు. ఈ నిర్ణయంతో మహిళలు అదానీ, అంబానీల స్థాయిలో విద్యుత్ రంగంలో పోటీ పడే అవకాశం ఇచ్చామన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం పలు అవకాశాలు కల్పిస్తోందని సీఎం రేవంత్ వెల్లడించారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం ద్వారా వారి స్వేచ్ఛ పెరిగిందని సీఎం తెలిపారు. జిల్లాల్లో ప్రభుత్వ స్థలాలు కేటాయించి మహిళల చేతుల్లో పెట్రోల్ బంకులు నిర్వహించే అవకాశాలు ఇచ్చామన్నారు. దేశంలోనే తొలిసారి మహిళా యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టింది తెలంగాణ ప్రభుత్వమని చెప్పారు. రాష్ట్రంలో చీఫ్ సెక్రటరీ సహా కీలక అధికార పదవుల్లో మహిళలకు అవకాశాలు కల్పిస్తున్న ప్రభుత్వం తమదే అని అన్నారు. మహిళల శక్తి, నైపుణ్యంపై ప్రభుత్వానికి సంపూర్ణ విశ్వాసం ఉందని స్పష్టం చేశారు. తెలంగాణను దేశంలోనే మహిళలకు అత్యంత భద్రత



కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. మహిళల రక్షణను సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని సీఎం రేవంత్ అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితేనే కుటుంబం, రాష్ట్రం, దేశం బలపడుతుందన్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో మహిళలు సైంటిస్టులు, డాక్టర్లు, ఇంజనీర్లుగా రాణిస్తున్నారని తెలిపారు. మహిళలు ధైర్యంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. ఎక్కడైనా మహిళలపై వేధింపులు జరిగితే నిలబడి ప్రశ్నించే ధైర్యం సమాజంలో రావాలన్నారు. కాలేజీలు, బస్టాండ్లు సహా ఎక్కడైనా జరిగే వేధింపు లను చూసీ చూడనట్టు ఉండడం కూడా నేరాన్ని ప్రోత్సహించడమే అని అన్నారు. సోషల్ మీడియా ద్వారా మహిళలపై సైబర్ వేధింపులు పెరుగుతున్నాయని తెలిపారు. మహిళలపై మార్ఫింగ్, ఫేక్ వీడియోలు వంటి సైబర్ నేరాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీజీపీ శివధర్‌రెడ్డి, నగర పోలీసు కమిషనర్ సజ్జనార్, సినీ నటుడు సాయి దుర్గతేజ్ తదితరులు పాల్గొన్నారు.



# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

21st ANNIVERSARY 2004-2025



ఆదివారం 08-03-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 291 రూ॥ 6.00




# చిన్న మిల్లర్లు పేనుకుంటున్న ఉరితాళ్లు!?

నేటిధాత్రి ఎక్స్‌క్లూసివ్ exclusive




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888


* రాష్ట్ర నాయకుల్లారా ఇప్పటికైనా సిగ్గుపడండి?
* అసలు డిఫాల్టర్ లు మిల్లర్లా! పాలకులా?
* పాలకులను ప్రశ్నించలేని యూనియన్లు ఎందుకు?
* మహిళా మిల్లర్ ఆత్మహత్యకు కారకులెవరు?

## ఆమె ప్రాణం ఖరీదు.. పెండింగ్ లో వున్న మిల్లింగ్ చార్జీలు కాదా?


* బకాయిల పేరుతో పెరుగుతున్న ఒత్తిళ్ళు?
* చిన్న మిల్లర్ "చితి"కి పోతున్నా యూనియన్ నాయకులు కదలరా?
* 500 మంది కోసం 3000 మందికి ఉరితాళ్లు పేనుతారా?
* ఈ పాపం యూనియన్ నాయకులది కాదా!
* పదేళ్లుగా మిల్లింగ్ ఛార్జీలను చెల్లించని పాలకులది కాదా?







మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి




* పదేళ్లుగా మిల్లింగ్ చార్జీలు పాలకులు ఇవ్వకుంటే అడగరా?
* ఎవరి ప్రయోజనాల కోసం నాయకులయ్యారు?
* పెద్ద నాయకుల నిర్లక్షానికి చిన్న మిల్లర్లు ప్రాణం తీసుకోవాలా?
* పదేళ్లుగా ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలపై నోరేత్తరా?
* చిన్న మిల్లర్లను బలి చేస్తారా? వారి ప్రాణాలు మింగేస్తారా?
* గత ప్రభుత్వం చేసిన పాపానికి మిల్లర్లు బలి కావాలా?
* చిన్న మిలర్ల మెడలో డిఫాల్టర్లని బోర్డు వేసి దొంగలను చేస్తారా?

## ప్రాణం తీసుకున్న ఆ "మహిళ మిల్లర్" పాడే మోయడానికి అసలు మీరు ఎలా అర్హులవుతారు?

## రాష్ట్ర నాయకుల స్వార్థానికి పాడేనెక్కుతున్న మిల్లర్లు?

## బకాయిలు చెల్లిస్తే ఆమె ప్రాణం తెచ్చిస్తారా?

* కేసులు నమోదు చేస్తామనే అధికారులకు వాస్తవాలు తెలుసా?
* నాయకుల లెక్కల్లోని బొక్కలే చిన్న మిల్లర్ల పాలిట శాపాలు!
* మిల్లర్లకు ప్రభుత్వం చెల్లించాల్సిన మిల్లింగ్ బకాయిలు ఎప్పుడైనా చూసుకున్నారా?
* వారిని నాయకులుగా ఎంచుకోవడానికి మిల్లర్లకు బుద్ధి లేదా?
* మిల్లర్లకు ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలను ఇప్పించలేని దౌర్భాగ్య స్థితిలో నాయకులు?
* ప్రభుత్వం ఇచ్చిన వడ్లను మాయం చేసిన గజదొంగలు ఎవరు?
* నాయకుల బకాయిల బండారాలు బయట పడతాయానే నోరు మూసుకున్నారా?
* మిల్లు లేని వాడు మిలర్ల నాయకుడా?
* మిల్లు కిరాయికి ఇచ్చినవాడు అధ్యక్షుడై మిల్లర్ల హక్కులు కాపాడతాడా?

## నాయకులుగా చెలామణి అయ్యేందుకు వారికి సిగ్గు అనిపించడం లేదా?

## మైనింగ్ మాఫియా కు పాలకుల అండదండలా? అన్నం పెట్టే మిల్లర్ల మెడకు బకాయిల గుది బండలా?

* పది సంవత్సరాల పెండింగ్ మిల్లింగ్ బకాయిలు అడగొద్దా?
* బకాయిలు చెల్లించమని చిన్న మిల్లర్లకు వేధింపులా?

హైదరాబాద్, నేటిధాత్రి:

సీత కష్టం సీతది..పీత కష్టం పీతది అని సామెత. అలాంటివే కొంత మంది చిన్న మిల్లర్ల పరిస్దితి. పైన పటారం లోన లొటారంలా వుంది. తెలంగాణలోని చిన్న మిల్లర్ల జీవితాలు పైకి కనిపించేంత గొప్పగా ఏమీ వుండవు. పైన సిల్క్ షర్టు వేసుకున్నా, లోపల చిరిగిన బనియన్ వెక్కిరిస్తూనే వుంటుంది. అది పైకి కనిపించనట్లే, చిన్న మిల్లర్లు ఎదుర్కొనే కష్టాలు ఎవరికీ కనిపించేవి కాదు. సహజంగా మిల్లర్లు అనగానే ధనవంతులు, భవంతులు, ఆడంబరాలు అని అందరూ అనుకుంటారు. కాని వాళ్లుపడే వేదన, కష్టం ఎవరికీ చెప్పుకోరు. ఎవరికి చెప్పుకున్నా తీరేవి కాదు. అందుకే వారి కష్టం, నష్టం ఎవరికీ చెప్పుకోరు. అందుకే తెలంగాణలోని చిన్న మిల్లర్లు చితికిపోతున్నారు. నలిగిపోతున్నారు. నానా తంటాలు పడుతున్నారు. యాతన పడుతున్నారు. గట్టెక్కే మార్గం లేక కొంత మంది ఉరితాళ్లు పేనుకుంటున్నారు. పరువు కోసం జీవితాలను త్యాగం చేసుకుంటున్నారు. అలాంటి ఘటనే ఇటీవల కరీంనగర్ జిల్లాలో జరిగింది. వారికి శత్రువులు ఎవరో కాదు. మర్రిచెట్టులా పాతుకుపోయిన పెద్ద మిల్లర్లు, కనికరం చూపని పాలకుల మూలంగా చిన్న మిల్లర్ల జీవితాలు ఆగమౌతున్నాయి. ఊపిరి తీసుకోలేనంత కష్టం వెళ్లదీస్తున్నారు. దినదిన గండంగా బతుకుతున్నారు. ఇటీవల ఓ మహిళా మిల్లర్ల ఆ కష్టాలను నుంచి బైటపడే మార్గం కనిపించక తనవు చాలించింది. అంటే పరిస్దితి ఎంత దారుణంగా వుందో అర్ధం చేసుకోవచ్చు. వాళ్లు చేసిన పాపం లేదు. మోసం లేదు. కాని జీవితాలు బలి చేసుకోవాల్సి వస్తోంది. బలన్మరణాలను కోరుకోవాల్సి వస్తోంది. ప్రాణం తీసుకునేంత పుట్టెడు దుఖం కడుపులో వుంటే తప్ప ఎవరూ అంతటి కఠినమైన నిర్ణయం తీసుకోలేరు. ఎందుకంటే చిన్న మిల్లర్ల గోస చూసేవారు లేరు. వారి గోడు వినిపించుకునే వారు లేరు. వారిని పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. అంతటి దౌర్భాగ్య స్దితిలో బతుకులీడుస్తున్నారు. వింటేనే కన్నీళ్లు ఆగడం లేదు. అలాంటి నరకం అనుభవిస్తున్న వారి జీవితాలు ఎంత ఆగమ్య గోచరంగా వున్నాయో అర్ధం చేసుకోవచ్చు. ఇంతకీ వారు చేసిన పాపం ఏమిటి? గత పది సంవత్సరాల కాలంగా ప్రభుత్వం నుంచి రావాల్సిన మిల్లింగ్, ట్రాన్స్‌పోర్టు ఇలా కొన్ని రకాల చార్జీలు అందడం లేదు. ఇదిగో వస్తాయి..అదిగో వస్తాయని పది సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చే వడ్లను తీసుకొని మిల్లింగ్ చేస్తున్నారు. ప్రభుత్వానికి అందిస్తున్నారు. కాని వారికి రావాల్సిన చార్జీలు మాత్రం అందడం లేదు. అందుకే వారు ఆ చార్జీల కోసం చకోర పక్షులుగా ఎదురుచూస్తున్నారు. రెండేళ్లు క్రితం ప్రభుత్వం మారింది. ఇప్పటి ప్రభుత్వమైనా తమను ఆదుకుంటుంది. తమకు రావాల్సిన బకాయి చార్జీలు వస్తాయని చిన్న మిల్లర్లు ఆశగా ఎదురుచూస్తున్నారు. అయినా వాటి జాడ లేదు. చార్జీలు వచ్చింది లేదు. వస్తాయన్న నమ్మకం ఇప్పట్లో కనిపించడం లేదు. పైగా చిన్న మిల్లర్లు కొన్ని సార్లు తప్పని పరిస్తితుల్లో ప్రభుత్వానికి పెట్టాల్సిన బియ్యం పెట్టలేకపోయారు. ప్రభుత్వం నుంచి చార్జీలు

12లో

## అక్రమ పట్టాను రద్దుచేసి తమకు

# న్యాయం చెయ్యండి

**1986లో సాధాబైనామా 50 ఏళ్లుగా సాగులో రైతు**




- 2023లో మరోవ్యక్తికి రిజిస్ట్రేషన్ చెలరేగిన భూ వివాదం
- పట్నం నరేందర్ రెడ్డి అండతోనే నర్సింహారెడ్డి దౌర్జన్యం అంటూ బాధితుల ఆరోపణలు
- అసలు హక్కుదారులైన తమకు న్యాయం చెయ్యాలంటూ
- బాధితుడు ఎమ్మార్వోకు, పోలీసులకు బాధితుడి పిర్యాదు

నేటిధాత్రి, చేవెళ్ల :

ఆర్ఎస్సార్ భూమికి రిజిస్ట్రేషన్ చేసుకుని కబ్జాలో ఉన్న అసలు రైతుపై దౌర్జన్యం చేసిన ఘటన రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలపరిధిలోని రుద్రారం రెవెన్యూపరిధిలో జరిగింది. అసలు రైతు వివరాల ప్రకారం..రుద్రారం గ్రామానికి చెందిన బూర్గుల అంజయ్య గౌడ్ కు రుద్రారం రెవెన్యూపరిధిలోని సర్వేనెంబర్ 76లో 2-14 గుంటల పట్టభూమి 1986లో సాధాబైనామా అయ్యింది. 1975 నుండి అంజయ్య గౌడ్ ఆయన తదనంతరం ఆయన కుటుంబం సాగు చేసుకుంటూ వస్తున్నారు. అయితే ఈ 76 సర్వే నెంబర్ ఆర్ఎస్సార్ మూడు ఎకరాలు పెరిగింది. ఇదిలా ఉండగా షాబాద్ మండలం గొల్లూరు గూడ గ్రామానికి చెందిన నరసింహారెడ్డి అనే వ్యక్తి 2023 లో ఇదే సర్వే నెంబర్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు.

3 రోజులుగా అంజయ్య కుటుంబికులు భూమి చదును చేస్తుకుంటున్నారు. ఈ క్రమంలో శనివారం ఉదయం నర్సింహారెడ్డి జేసీబీతో వచ్చి నాది అంటూ, నా భూమిలో చదును చెయ్యటానికి మీరెవరంటూ దౌర్జన్యంగా బెదిరింపులకు దిగాడనికి బూర్గుల భాస్కర్ ఆయన చెల్లెలు నిర్మల ఆరోపించారు. భాస్కర్ తాత అయినా బూర్గుల అంజయ్యగౌడ్ మరణాంతరం 50 ఏళ్లుగా కబ్జాలో ఉన్న మేము హక్కుదారులమని, ఆర్ఎస్సార్ భూమికి రెవెన్యూ అధికారులు పట్టా రిజిస్ట్రేషన్ ఎలా చేస్తారని, తమకు అధికారులే అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ భూమిపై అధికారులు విచారణ జరిపి వాస్తవంగా కబ్జాలో ఉన్న మాకు పట్టా చెయ్యాలని వేదుకున్నారు.



### కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అండతోనే దౌర్జన్యం

కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అండతోనే అక్రమ పట్టాతో బొబ్బిలిగామ నర్సింహారెడ్డి దౌర్జన్యం చేస్తున్నాడని బాధితులు ఆరోపించారు. తమకు మీరే న్యాయం చెయ్యాలంటు మీడియా ముఖంగా పట్నం నరేందరెడ్డిని వేడుకున్నారు. రెవెన్యూ అధికారులు రుద్రారంలో సమగ్ర విచారణ జరిపి 2023లో నర్సింహారెడ్డికీ అయినా భూమి పట్టాను రద్దు చేసి తమకు పట్టా ఇవ్వాలని షాబాద్ తాసిల్దార్ కు వినతి పత్రం అందించారు. అనంతరం తమ భూమిలో నరసింహారెడ్డి తమ భూమిలో దౌర్జన్యం చేస్తున్నాడని షాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పర్యటన



కొడిమ్యాల, నేటిధాత్రి:


జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలాన్ని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ 99 రోజుల ప్రణాళికలో భాగంగా సందర్శించారు.మండల కేంద్రంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఉదయం కోడిమ్యాల మండల కేంద్రంలో చిలుక వాగు, బస్ స్టాండ్ ప్రాంతం, గ్రామాలలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పనులను పరిశీలించారు. అనంతరం దమ్మయ్యపేట గ్రామానికి వెళ్లి గ్రామ పంచాయతీ భవనం, అంగన్వాడీ భవనం నిర్మాణ పనులను పర్యవేక్షించారు. నాచుపెల్లి ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన కలెక్టర్ అక్కడ విద్యార్థులతో ఇంటరాక్షన్ కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్న భోజన పథకం అమలు విధానం, భోజనం నాణ్యతను పరిశీలించేందుకు విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన కలెక్టర్ సత్యప్రసాద్, 99 రోజుల ప్రణాళికలో భాగంగా కోడిమ్యాల మండల కేంద్రం దమ్మయ్యపేట గ్రామంలో జరుగుతున్న పలు నిర్మాణ పనులను పరిశీలించినట్లు తెలిపారు. పనులు పూర్తయిన వెంటనే వాటిని ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు త్వరలోనే ప్రారంభోత్సవాలు నిర్వహిస్తామని చెప్పారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించేందుకు స్వయంగా భోజనం చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జీవన్ రెడ్డి, ఎమ్మార్వో కిరణ్ కుమార్, ఎంపీడీవో స్వరూప, ఎంపీ ఓ భగవాన్, ఈఓ వంశి వర్ధన్, ఏ ఈ చంద్రశేఖర్, వివిధ సంస్థల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# కాశీబుగ్గలో క్యాతం రవీందర్ ఎంట్రీ

## 20వ డివిజన్ రాజకీయాలు రసవత్తరం.



స్థానిక రాజకీయాల్లో కొత్త హీట్..







- కాంగ్రెస్ కండువా కప్పుకున్న క్యాతం రవీందర్ నేత..
- సారయ్య-కొండా వర్గపోరు మధ్య 20వ డివిజన్ రాజకీయాల్లో కొత్త మలుపు..
- నవీన్ రాజ్ వ్యూహాత్మక అడుగు.. క్యాతం ఎంట్రీతో స్థానిక కార్పొరేటర్‌కు చెక్?
- కాశీబుగ్గ కాంగ్రెస్‌లో కొత్త సమీకరణాలు.. రవీందర్ ఎంట్రీతో రాజకీయ వేడి
- వర్గపోరు మధ్య 20వ డివిజన్ రాజకీయాలు వేడెక్కిన వేళ.. కొత్త నాయకత్వానికి ప్రజల మద్దతు?
- స్థానిక కార్పొరేటర్‌కు సవాల్‌గా మారుతున్న పరిణామాలు..





వరంగల్, నేటిధాత్రి:

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న వర్గపోరు ఇప్పుడు కాశీబుగ్గ 20వ డివిజన్ రాజకీయాల్లో కొత్త మలుపు తీసుకుంది. గత



మున్సిపల్ ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయిన స్థానిక నాయకుడు క్యాతం రవీందర్ శనివారం కాశీబుగ్గలోని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి కొండా సురేఖకు స్వాగతం పలుకుతూ మహిళలు, యువతతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. యువత బైక్ ర్యాలీ ముందుండగా, పెద్ద ఎత్తున ప్రజలు తిలక్ రోడ్ మార్గంగా కివీఎస్ ఫంక్షన్ హాల్‌కు చేరుకున్నారు. అక్కడ జరిగిన కార్యక్రమంలో క్యాతం రవీందర్ కాంగ్రెస్ పార్టీలో చేరడం స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

కొండా వర్గం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో క్యాతం రవీందర్‌కు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు మంత్రి కొండా సురేఖ. రాబోయే కార్పొరేషన్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కాశీబుగ్గ 20వ డివిజన్ నుండి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వాలని కొండా వర్గం భావిస్తున్నట్లు స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది.

పద్మశాలి కమ్యూనిటీకి చెందిన క్యాతం రవీందర్



స్థానికంగా మంచి పరిచయాలు కలిగి ఉండటంతో పాటు ఆర్థికంగా బలమైన నాయకుడిగా గుర్తింపు పొందారు. గత ఎన్నికల్లో స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోవడం వల్ల ఈసారి సెంటిమెంట్ కూడా తనకు అనుకూలంగా మారే అవకాశముందని ఆయన అనుచరులు



భావిస్తున్నారు.

ఇదిలా ఉండగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ప్రస్తుతం రెండు వర్గాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. మంత్రి కొండా సురేఖ వర్గం ఒకవైపు ఉండగా, మాజీ మంత్రి బసవరాజు సారయ్య వర్గం మరోవైపు ఉంది. గతంలో కొండా వర్గానికి చెందిన కాశీబుగ్గ 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేందర్ కుమార్ మేయర్ పదవి విషయంలో విభేదాలు రావడంతో సారయ్య వర్గంలో చేరిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి వరంగల్ తూర్పులో జరిగే కార్యక్రమాలు కూడా రెండు వర్గాలుగా విడిపోయి నిర్వహించబడుతున్నాయి.

ఈ నేపథ్యంలో అదే డివిజన్‌కు చెందిన క్యాతం రవీందర్‌ను కాంగ్రెస్ పార్టీలోకి తీసుకురావడం ద్వారా స్థానిక కార్పొరేటర్‌కు బలమైన ప్రత్యర్థిని నిలబెట్టాలని కొండా అనుచరులు గోపాల నవీన్ రాజ్ వ్యూహాత్మకంగా అడుగులు వేశారని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. క్యాతం రవీందర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా భారీ సంఖ్యలో మహిళలు, యువకులు సహా సుమారు రెండు వేల మంది పాల్గొనడం కాశీబుగ్గలో చర్చనీయాంశమైంది. డివిజన్‌లోని అనేక గల్లీల్లో



ఆయనకు మద్దతుగా ప్లెక్సీలు ఏర్పాటు చేయడం కూడా స్థానికంగా రాజకీయ వేడి పెంచింది.

ఇదిలా ఉండగా కాశీబుగ్గ ప్రజల్లో కూడా మార్పు కోసం ఆకాంక్ష కనిపిస్తున్నట్లు చర్చ జరుగుతోంది. ఎన్నో సంవత్సరాలుగా అదే పాతతరం నాయకులు ఆధిపత్యం కొనసాగిస్తున్న నేపథ్యంలో కొత్త యువ నాయకత్వానికి అవకాశం ఇవ్వాలని కొంతమంది స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.

అదే సమయంలో ఇటీవల గుడి సమస్యతో పాటు ఇతర విషయాల్లో స్థానిక కార్పొరేటర్ చేసిన వ్యాఖ్యలు కొంతమంది యువతలో అసంతృప్తికి దారితీశాయని స్థానికంగా చర్చ సాగుతోంది. మరోవైపు ఒక వార్త ప్రచురితమైన నేపథ్యంలో రిపోర్టర్‌కు ఫోన్ ద్వారా బెదిరింపులు జరిగినట్లు కూడా సమాచారం వినిపిస్తోంది. రాజకీయాల్లో విభేదాలు సహజమే అయినప్పటికీ వాటిని రాజకీయంగానే ఎదుర్కోవాలి కానీ విలేకరులను లక్ష్యంగా చేసుకుని ఒత్తిళ్లు తేవడం సరైన విధానం కాదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

డివిజన్‌లో ప్రజల సమస్యలపై దృష్టి సారించి పని చేయడం ద్వారానే ప్రజల మద్దతు పొందవచ్చని స్థానికులు సూచిస్తున్నారు. ఈ పరిణామాలన్నింటి మధ్య రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో కాశీబుగ్గ 20వ డివిజన్ రాజకీయాలు మరింత ఆసక్తికరంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. క్యాతం రవీందర్‌కు కాంగ్రెస్ పార్టీ టికెట్ లభిస్తే స్థానిక రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

## అన్నయ్య చిరంజీవికి

# ఎన్టీఆర్ పురస్కారం

**తమ్ముడు పవన్‌కల్యాణ్ అభినందనలు**



అమరావతి, నేటిధాత్రి:

మెగాస్టార్ చిరంజీవి కి ఎన్టీఆర్ జాతీయ పురస్కారాన్ని ప్రకటించడం పట్ల ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అభినందనలు వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం గద్దర్ సినీ అవార్డులను ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా చిరంజీవికి అవార్డు రావడం పట్ల ఆయన తమ్ముడు పవన్‌కల్యాణ్ సంతోషం వ్యక్తం చేశారు. తెలుగు సినీ పరిశ్రమలో చిరంజీవి ప్రస్థానం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. అదే విధంగా అవార్డు గ్రహీతలు కమల్ హాసన్, సింగీతం శ్రీనివాసరావు, అశ్వినీదత్, ఆర్ .నారాయణమూర్తి, రమేశ్ ప్రసాద్, సుద్దా అశోక్ తేజకు, జయసుధకు అభినందనలు తెలిపారు.





# దుగ్గొండి మండలంలో అధిక ధరలకు మద్యం విక్రయాలు

- బెల్టు షాపులతో మందుబాబుల జేబులకు చిల్లు
- పట్టించుకొని ఎక్సైజ్ శాఖ అధికారులు..
- విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటాం..
- నర్సంపేట ఎక్సైజ్ సీఐ నరేష్ రెడ్డి..

దుగ్గొండి,నేటిధాత్రి:


దుగ్గొండి మండల పరిధిలో ప్రభుత్వ అనుమతులతో నిర్వహిస్తున్న మద్యం దుకాణాలల్లో అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారు.నిబంధనలకు విరుద్ధంగా బ్రాంది షాపులు నడుపుతున్నారని ఆరోపణలను జోరుగా జరుగుతున్న సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారని చర్చలు జరుగుతున్నాయి.గ్రామాల్లో అక్రమంగా నిర్వహిస్తున్న నిషేధిత బెల్టు షాపులను ఆసరగా తీసుకున్న మద్యం దుకాణాల యాజమాన్యాలు మద్యాన్ని అధిక ధరలకు బహిర్గతంగా అమ్ముకుంటున్నారని బాహుబాటంగా చెపుతున్నారు. ఈ వ్యవహారం మొత్తం సంబంధిత ఎక్సైజ్ అధికారులు తెలిసినప్పటికీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అని పలువురు ఆరోపిస్తున్నారు.దుగ్గొండి మండలంలో మూడు మద్యం దుకాణాలు ప్రభుత్వం నిర్వహించిన టెండర్ లను దక్కించుకొన్న కొందరు వ్యాపారులు దుగ్గొండి మండల కేంద్రంలో ఒక షాపు, గిర్నిబావిలో రెండు దుకాణాలు ఉన్నాయి.ఐతే మద్యం వ్యాపారస్తులు అధిక కాసులకు కక్కుర్తిపడి సిండికేట్ గా మారి బెల్టు షాపులకు అధిక ధరలకు మద్యాన్ని అమ్ముకుంటున్నారని పలువురు తెలుపుతున్నారు.

### ఒక పుల్ బాటిల్ కు రూ.80 అదనపు వసూల్..

దుగ్గొండి మండలం పరిధిలోని ఆయా గ్రామాలను మూడు మద్యం దుకాణాల యాజమాన్యాలు మూడు భాగాలుగా విభజించుకున్నారు.వారు నిర్ణయించుకున్న గ్రామాలకు సంబంధించిన బెల్టు షాపుదారులు వారు నిర్ణయించుకున్న మద్యం దుకాణంలో ఎక్కువ ధరలకు కొనుగోలు చేయాలని హుకుం జారీచేశారు.బీర్ బాటిల్,ఏదైనా క్వార్టర్ సీసాకు రూ.20 అదనంగా,అలాగే ఫుల్ బాటిల్ కు రూ.80 ఎక్కువ తీసుకొని బెల్టు షాపులకు విక్రహిస్తున్నారు.అలాగే మందు బాటిళ్లకు షాపుల వారిగా ప్రత్యేక స్టిక్కర్లు అంటించడం,మద్యం దుకాణాల యాజమాన్యాలనే ఎక్సైజ్ శాఖ పోలీసుల అవతారంలో బెల్ట్ షాపులపై రైడింగ్స్ చేయడం జరుగుతున్నదని పలువురు మందుబాబులు తెలుపుతున్నారు.గ్రామాల్లో సాధారణ కుటుంబాలు నిత్యం కూలినాలి చేసుకొని మద్యం సేదతీరేందుకు వెళ్లిన మందుబాబులకు అధిక రేట్ల వసూల్ లతో వారి జేబులకు చిల్లు పడుతున్నాయని పలువురు మందుబాబులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మద్యం దుకాణాలలలో అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్న దుకాణాల యాజమాన్యాలపై ఎక్సైజ్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నారు.

### అధిక ధరల విక్రయాల పట్ల విచారణ చేయడతాం

దుగ్గొండి మండలం పరిధిలోని నిర్వహిస్తున్న మద్యం దుకాణాలల్లో అధిక ధరలకు మద్యం విక్రయాల పట్ల విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకుంటామని నర్సంపేట ఎక్సైజ్ సీఐ నరేష్ రెడ్డి స్పష్టం చేశారు.గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహించడం చట్టరీత్యా నేరం అని అన్నారు.దుగ్గొండి మండలం ఉన్న మూడు మద్యం దుకాణాలల్లో ఎమ్మార్పీ రేట్లకే విక్రయాలు జరగాలి.ప్రభుత్వ



నిబంధనలకు విరుద్ధంగా అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సిఐ నరేష్ రెడ్డి తెలిపారు.

# సీనియారిటీ కంటే సిన్సియారిటీకి గౌరవం..

**కమిట్మెంట్‌కు రాజ్యసభ బహుమతి**

**టికెట్ కోసం ఆరాటపడకుండా పార్టీ కోసం పనిచేసిన వేం నరేందర్ రెడ్డికి రాజ్యసభ అవకాశం**




**వరంగల్, నేటిధాత్రి:** రాజకీయాల్లో స్నేహం, త్యాగం, కమిట్మెంట్‌లకు విలువ ఉండదని సాధారణంగా అనిపించినా సరైన సమయం వచ్చినప్పుడు అవే నాయకుడి మెరిట్స్‌గా మారి పదవులను అందించే ఉదాహరణగా వేం నరేందర్ రెడ్డి నిలిచారు. కాంగ్రెస్ పార్టీ తరఫున వేం నరేందర్ రెడ్డి రాజ్యసభకు ఎన్నిక కావడం ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. సీనియర్ నాయకులను పక్కనపెట్టి ఆయనకు అవకాశం ఇవ్వడం కాంగ్రెస్‌లోని ఒక వర్గంలో అసంతృప్తిని రగిలించినా, సీనియారిటీ కంటే సిన్సియారిటీకి ప్రాధాన్యం ఇచ్చి అధిష్టానం ఈ నిర్ణయం తీసుకున్నట్టు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. గత రెండు అసెంబ్లీ ఎన్నికలు (2018, 2023) అలాగే 2019, 2024 లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాలు ఉన్నప్పటికీ టికెట్ కోసం ఆరాటపడకుండా పార్టీ కోసం తెరవెనుక పనిచేసిన వేం నరేందర్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డికి సన్నిహితుడిగా పార్టీ వ్యవహారాలు చూసుకుంటూ వచ్చారు. అదే ఓపిక ఇప్పుడు ఆయనకు మెరిట్‌గా మారి రాజ్యసభ స్థానం దక్కేలా చేసింది. ఉమ్మడి వరంగల్ జిల్లా కేసముద్రం మండలానికి చెందిన వేం నరేందర్ రెడ్డి కుటుంబానికి ప్రాంతంలో రాజకీయంగా మంచి పట్టు ఉంది. రజాకార్ల వ్యతిరేక పోరాటంలో ఆయన కుటుంబం పాల్గొనగా, ఆయన తాత పుల్లారెడ్డి ఆ పోరాటంలో పాల్గొన్న వ్యక్తిగా గుర్తింపు పొందారు. ఆయన తండ్రి చెన్నకృష్ణారెడ్డి సర్పంచ్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్‌గా పనిచేయగా, సోదరుడు పురుషోత్తం రెడ్డి జడ్పీటీసీగా, వదిన ఉమా సర్పంచ్‌గా పనిచేశారు. మొదట జనతాపార్టీలో క్రియాశీలకంగా ఉన్న వేం నరేందర్ రెడ్డి తరువాత టీడీపీలో చేరి రాజకీయాల్లో కొనసాగారు. 2001 జిల్లా పరిషత్ ఎన్నికల్లో జడ్పీ చైర్మన్ లక్ష్యంగా నల్లబెల్లి మండలం నుంచి పోటీ చేసి తెరాస అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి చేతిలో ఓటమి పాలయ్యారు. అయితే 2004 అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్యంగా మహబూబాబాద్ నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి కాంగ్రెస్, జనతా పార్టీ అభ్యర్థుల మధ్య ఓట్ల చీలికతో కేవలం మూడు వేల మెజారిటీతో విజయం సాధించారు. ఆ ఎన్నికల్లో వేం నరేందర్ రెడ్డికి 50,348 ఓట్లు రాగా, భరత్ చంద్రారెడ్డికి 47,059, రాజవర్ధన్ రెడ్డికి 41,757 ఓట్లు వచ్చాయి. తర్వాతి రాజకీయ పరిణామాల్లో 2009లో వరంగల్ ఈస్ట్ నుంచి నామినేషన్ వేసినప్పటికీ రాజకీయ సమీకరణాల నేపథ్యంలో విత్‌డ్రా చేసుకున్నారు. 2010 ఉపఎన్నికల్లో పోటీ చేసినా గణనీయమైన ఓట్లు రాకపోవడంతో డిపాజిట్ కోల్పోయారు. 2015లో ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో జరిగిన ఓటుకు నోటు కేసు తర్వాత రేవంత్ రెడ్డి, వేం నరేందర్ రెడ్డిల మధ్య బంధం మరింత బలపడింది. 2017లో రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీలో చేరిన వేం నరేందర్ రెడ్డి అప్పటి నుంచి పార్టీకి బ్యాక్ ఆఫీస్ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. తెలంగాణ కాంగ్రెస్‌లో పాత, కొత్త నాయకుల మధ్య వివాదాలు కొనసాగుతున్న నేపథ్యంలో అధిష్టానం మాత్రం పార్టీకి ఉపయోగపడే నాయకులకు అవకాశాలు ఇవ్వాలనే విధానాన్ని కొనసాగిస్తోంది. జీవన్ రెడ్డి, కోదండరెడ్డి, మధు యాష్కీ వంటి సీనియర్ నాయకులు పోటీలో ఉన్నప్పటికీ సీఎం కోటాలో వేం నరేందర్ రెడ్డికి రాజ్యసభ దక్కడం ఆయన పార్టీ పట్ల చూపిన కమిట్మెంట్‌కు గుర్తింపుగా భావిస్తున్నారు. రాజకీయాల్లో ఓపికతో, నిబద్ధతతో పనిచేస్తూ అవకాశాల కోసం వేచిచూసిన నాయకుడికి చివరకు ఫలితం దక్కుతుందనే విషయాన్ని వేం నరేందర్ రెడ్డి రాజకీయ ప్రయాణం మరోసారి రుజువు చేసింది.

# మహిళా శక్తి సమాజ ప్రగతికి బలమైన పునాది

**మార్చి 8 మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల సేవలకు కృతజ్ఞతా వందనం........ఆత్మవిశ్వాసంతో ముందుకు నేటి మహిళలు.**

**వరంగల్, నేటిధాత్రి:** ప్రతి సంవత్సరం మార్చి 8న ప్రపంచవ్యాప్తంగా మహిళా దినోత్సవాన్ని నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని గుర్తు చేసే ప్రత్యేక రోజు ఇదే. కుటుంబ నిర్వహణ నుండి దేశ నిర్మాణం వరకు ప్రతి రంగంలో మహిళలు తమ ప్రతిభను చాటుకుంటూ సమాజాన్ని ముందుకు నడిపిస్తున్నారు. మహిళల విద్యా హక్కుల కోసం పోరాడిన ప్రముఖ సామాజిక సంస్కర్తల్లో ముందుగా గుర్తుకు వచ్చేది సావిత్రీబాయి పూలే. మహిళలకు విద్య అవసరమని సమాజానికి చాటి చెప్పిన ఆమె సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయి. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో విశిష్ట పాత్ర పోషించిన కవయిత్రి సరోజినీ నాయుడు మహిళలకు స్ఫూర్తిదాయకంగా నిలిచారు. దేశ రాజకీయ చరిత్రలో ధైర్యవంతమైన నాయకురాలిగా నిలిచిన మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ మహిళలు కూడా అత్యున్నత పదవులను అధిరోహించగలరని నిరూపించారు. అంతరిక్ష రంగంలో భారతదేశ కీర్తిని ప్రపంచానికి పరిచయం చేసిన కల్పన చావ్లా యువతకు ప్రేరణగా నిలిచారు. క్రీడా రంగంలో కూడా భారత మహిళలు విశేష విజయాలు సాధిస్తున్నారు. ఒలింపిక్ పతక విజేత పి.వి సింధు మరియు ప్రపంచ స్థాయి బాక్సింగ్ క్రీడాకారిణి మేరీ కోమ్ భారత మహిళల ధైర్యం, పట్టుదల ప్రపంచానికి చాటిచెప్పారు. ఇలాంటి గొప్ప మహిళల స్ఫూర్తితో నేటి మహిళలు కూడా విద్య, స్వావలంబన, ఆత్మవిశ్వాసాన్ని ఆయుధంగా చేసుకొని ముందుకు సాగాలని నిపుణులు సూచిస్తున్నారు. కుటుంబ బాధ్యతలతో పాటు సమాజ అభివృద్ధిలో కూడా మహిళలు కీలక పాత్ర పోషించాలని వారు పేర్కొంటున్నారు. నేటి మహిళలు ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతూ తమ ప్రతిభను నిరూపించుకుంటే సమాజ ప్రగతికి మరింత బలమైన పునాది ఏర్పడుతుందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మహిళలను గౌరవించే సమాజమే నిజమైన అభివృద్ధిని సాధించగలదని నిపుణులు పేర్కొంటున్నారు. విద్య, విజ్ఞానం, రాజకీయాలు, క్రీడలు, వ్యాపారం వంటి అనేక రంగాల్లో మహిళలు తమ ప్రతిభతో సమాజ ప్రగతికి బలమైన పునాది వేస్తున్నారు. మహిళలను గౌరవించే సమాజమే నిజమైన అభివృద్ధిని సాధించగలదని నిపుణులు పేర్కొంటున్నారు. మహిళలకు సమాన హక్కులు, సమాన అవకాశాలు కల్పిస్తూ వారి సాధికారతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలనే సందేశాన్ని మహిళా దినోత్సవం ఇస్తోంది.




**గంగరాజు కందికొండ**
**స్టాఫ్ రిపోర్టర్, నేటిధాత్రి, వరంగల్.**

# మా భూములు యధావిధిగా చేసి ఇప్పించండి



**లీజు డబ్బులు రాక ఆందోళనలో రైతులు**

**శాయంపేట, నేటిధాత్రి:** శాయంపేట మండలం తాహ రాపూర్ గ్రామానికి చెందిన భూమి 112 సర్వే నెంబర్ లోని భూములను తమకు ఇప్పించాలని బాధితులు శుక్రవారం విలేకరుల సమా వేశంలో కొమ్ముల మల్ల య్య,రేణిగుంట్లసదయ్య మాట్లాడుతూ తహరాపూర్ గ్రామ శివారులో 2015- 2016 రోడ్డు విస్తరణ మంజూరు పనుల కోసం గుడేపాడ్ నుండి చెల్పూర్ వరకు రోడ్డు విస్తరణ సందర్భంగా కాటం రవీందర్ తన తండ్రి అయిన తిరుపతిరెడ్డి క్రషర్ వేసి తన వ్యవసాయ భూమిని బలవం తంగా లీజుకు తీసుకోవడమే కాకుండా నివసించడానికి గుడిసెలు



వేసుకుంటామని చెప్పడంతో తన వ్యవసాయ భూమికి వెళ్లకుండా ఇంటి వద్ద ఉండి రైతులకు ఎలాంటి విషయం తెలువకుండా తమ వ్యవసాయ భూములోని మొరం రోడ్డువిస్తరణ పను లకు వినియోగించడం జరిగింది. మొరం తీయడం గమనించిన రైతులు వెంటనే అడగడంతో నీ భూములు మీకు యధావిధిగా చేసి ఇవ్వడం జరుగుతుంది మీకు ఎలాంటి హాని కలిగించమని హామీ ఇవ్వడం జరిగింది ఒక ఎకరానికి 60 వేల చొప్పున రెండు సంవత్సరాలు చెల్లించ డం జరిగింది. ఇప్పుడు డబ్బు లు ఇవ్వకుండా పది సంవత్స రం కాలయాపన చేయడం జరిగింది. రవీందర్ రెడ్డిని తీసుకుని రా! మీకు డబ్బులు ఇస్తాం. లీజు డబ్బులు ఒకరికి ఏడు సంవత్సరాలు, మరికొం తమంది రైతులకు 8 సంవ త్సరాలు లీజు డబ్బులు చెల్లించాలి. ఎకరానికి 60 వేల చొప్పున రెండు సంవత్సరాల పాటు చెల్లించడం జరిగింది. మా అగ్రిమెంట్ ప్రకారము మా భూమిని చదును చేసి ఇస్తే మేము వ్యవసాయం చేసుకుంటామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మా వ్యవసాయ భూమిని ఇస్తే వ్యవసాయం చేసి జీవనం గడుపుకుం టామని దుఃఖంతో ఆవేదన వ్యక్తం చేశారు.

**భూమిని పరిశీలించిన ఎమ్మార్వో....**

హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలోని తారాపూర్ గ్రామ శివారులో 112 వ సర్వే నెంబర్ను స్థానిక ఎమ్మార్వో తనిఖీ చేశారు హద్దులు దాని విస్తీర్ణం ఏ విధంగా ఉందో తనిఖీ చేయడం జరిగింది. రైతులకు ఎలాంటి హాని కలిగించకుండా చూస్తామని హామీ ఇవ్వడం జరిగింది.



# ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు...

**జహీరాబాద్ మండల్ ఎక్స యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ హోలియ దాసరి రాములు**



**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్, పట్టణంలో యూత్ కాంగ్రెస్ ఎక్స్ జహీరాబాద్ మండల్ అధ్యక్షుడు మేకల రాములు ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ మాసం ఉపవాసాలు 17వ రోజులు పూర్తి అయిన సందర్భంగా జహీరాబాద్ పట్టణ, పరిసర ప్రాంతాల ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరంలో ముస్లిం యువత ఎక్కువగా ఉపవాసాలు ఉండే అవకాశం ఉందన్నారు. ప్రతి ముస్లిం ఈ పవిత్ర రంజాన్ మాసంలో జకాత్ ఇవ్వటం ఆనవాయితీ అన్నారు. తద్వారా పెద ముస్లింలు కూడా పండుగ సంతోషంగా చేసుకునే అవకాశం కల్పించినట్లు అవుతుందన్నారు. జకాత్ ఇవ్వడం ప్రతి ముస్లిం కనీస ధర్మం అన్నారు. జకాత్ స్వీకరించడానికి వచ్చే ముస్లింలను ఆదరించాలని కోరారు. పవిత్ర రంజాన్ మాసంలో పేదలకు సహాయ సహకారాలు అందించడం ద్వారా ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు పొంది అల్లాహుతాలు కృపకు పాత్రులవుతారని పిరానీ పీర్ గౌసే ఆజం దస్తగీర్ జెండా ఘనంగా రంజాన్ పండగ వేడుకలు జరుపుకుంటారని యూత్ కాంగ్రెస్ జహీరాబాద్ మండల్ మాజీ అధ్యక్షుడు హోలియా దాసరి రాములు అన్నారు.

# సిరిసిల్లలో నూతన జిల్లా కోర్టు భవనానికి శంకుస్థాపన

**హైకోర్టు న్యాయమూర్తుల సమక్షంలో ఘనంగా ప్రారంభం**



**సిరిసిల్ల, నేటిధాత్రి:** సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిర్మించనున్న నూతన జిల్లా కోర్టు భవనానికి శంకుస్థాపన కార్యక్రమం శనివారం ఘనంగా జరిగినది. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు ప్రారంభించారు. న్యాయ వ్యవస్థ అభివృద్ధి దిశగా ఇది కీలక అడుగుగా నిలుస్తుందని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి హైకోర్టు న్యాయమూర్తి మరియు జిల్లా కోర్టుపరిపాలన న్యాయమూర్తి జస్టిస్ ఎన్. తుకారాం జీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు జస్టిస్ కె. లక్ష్మణ్, జస్టిస్ నందికొండ నర్సింగరావు, జస్టిస్ ఈ.వి. వేణుగోపాల్, జస్టిస్ పుల్లా కార్తీక్ కార్యక్రమంలో పాల్గొని శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నీరజ, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే, బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు, వివిధ శాఖల అధికారులు మరియు సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులకు అధికారులు, బార్ అసోసియేషన్ సభ్యులు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం భూమి పూజ కార్యక్రమం పాల్గొని, విద్యార్థిని విద్యార్థులు చేత సాంస్కృతిక కార్యక్రమాలు కూడా పాల్గొనడం జరిగినది. నూతన జిల్లా కోర్టు భవనం నిర్మాణంతో సిరిసిల్ల జిల్లాలో న్యాయ వ్యవస్థ మరింత బలపడటమే కాకుండా ప్రజలకు వేగవంతమైన మరియు సౌకర్యవంతమైన న్యాయ సేవలు అందుబాటులోకి రానున్నాయని అధికారులు తెలిపారు.






# ప్రజా పాలనలో భాగంగా స్కూల్ పరిసరాల్లో పరిశుభ్రత కార్యక్రమం

**చీకటాయపాలెం సర్పంచ్ చిదురాల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో శుభ్రత చర్యలు**
**అంగన్వాడీ కేంద్రాల తనిఖీ.....పరిశుభ్రతపై సిబ్బందికి సూచనలు**



**తొర్రూర్, నేటిధాత్రి:** ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా చీకటాయపాలెం గ్రామ సర్పంచ్ చిదురాల కృష్ణమూర్తి గ్రామంలోని పాఠశాల పరిసర ప్రాంతాల్లో శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. స్కూల్ ప్రాంగణం మరియు పరిసర ప్రాంతాలను స్వయంగా పర్యవేక్షిస్తూ శుభ్రపరిచే పనులను దగ్గరుండి చేయించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలను కూడా ఆయన సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. చిన్నారులకు అందుతున్న సేవలు, సదుపాయాలపై అంగన్వాడీ సిబ్బందితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. పిల్లలకు అందించే ఆహారం, పరిశుభ్రత ప్రమాణాలు సక్రమంగా పాటించాలని సూచించారు. అలాగే పాఠశాలలు మరియు అంగన్వాడీ కేంద్రాల పరిసర ప్రాంతాలను ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సర్పంచ్ సూచించారు. గ్రామంలో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలు కూడా ఈ కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. గ్రామంలో విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలంటే పాఠశాల పరిసరాలు శుభ్రంగా ఉండటం చాలా ముఖ్యమని సర్పంచ్ అన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డు సభ్యులు సిబ్బంది, అంగన్వాడీ వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ వెంటనే చర్యలు తీసుకోవాలి...



**జహీరాబాద్, నేటిధాత్రి:** సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్ నియోజకవర్గంలోని కోహీర్ మునిసిపాలిటీలోని వార్డులను శానిటైజ్ చేయడానికి కొత్తగా నియమితులైన ఇన్‌చార్జ్ మున్సిపల్ కమిషనర్ ఒక దరఖాస్తును సమర్పించారు, ఎందుకంటే కోహీర్ మునిసిపాలిటీలో ప్రజలు టైఫాయిడ్, డెంగ్యూ, మలేరియా మరియు ఇతర వ్యాధులతో బాధపడుతున్నారు. హొప్రభుత్వ అధికారులెవరూ దీనిపై దృష్టి పెట్టడం లేదని, ప్రజల నుండి చెత్తను సేకరించడానికి ఏడుగురు సిబ్బంది సరిపోరని వారు అన్నారు. హొమున్సిపాలిటీ కార్యాలయానికి ట్రాక్టర్ల సంఖ్యను పెంచాలని వారు డిమాండ్ చేశారు కొన్ని వార్డులలో మిషన్ భగీరథ నీటి సౌకర్యం లేకపోవడం వల్ల తాము సమస్యలను ఎదుర్కొంటున్నామని చెప్పారు.

# కష్టంతో కాదు ఇష్టంతో చదివి ఉన్నత స్థాయి చేరుకోవాలి

**బిజెపి నాయకుడు పాలింకర్ సంతోష్ 0Lన9**



**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్, నియోజకవర్గం పట్టణంలో గల 24 వ వార్డు బిజెపి నాయకుడు పాలెంకార్ సంతోష్ మాట్లాడుతూ... కష్టంతో కాదు ఇష్టంతో చదివి విద్యార్థుల జీవితంలో ఉన్నత స్థితికి చేరుకో వాలని పేర్కొన్నారు. శుక్రవారం 10వ తరగతి చదువుతున్న విద్యార్థి విద్యార్థినులకు కష్టపడి చదివి జీవితంలో ఏదైనా సాధించా లంటే ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లాలని సూచించారు. జీవితంలో లక్ష్యం ఏర్పరచుకొని లక్ష్యాన్ని సాధించేలా ముందుకెళ్లాలని ఆయన తెలిపారు. పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు త్వరలో పరీక్షలు ప్రారంభం కానున్నయని గురువులు బోధించి నటువంటి విద్యను ఒక క్రమపద్ధతిలో నేర్చు కొని పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని ఆశాభావం వ్యక్తంచేశారు. తల్లిదండ్రులకు చదువు చెప్పిన గురువులకు మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా విద్యార్థు లకు సూచించారు. యువత తమ లక్ష్యాలపై దృష్టి పెట్టి సామాజానకి ఆదర్శంగా నిలవాలని సూచించారు.

# జహీరాబాద్: కారు బోల్తా, ఆరుగురికి తీవ్ర గాయాలు




**జహీరాబాద్, నేటిధాత్రి:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం బుచ్చినెల్లి సమీపంలోని 65వ జాతీయ రహదారిపై శనివారం ఉదయం ఒక కారు అదుపు తప్పి బోల్తా పడింది. హొ ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. హొహైదరాబాద్ నుంచి కర్ణాటక వైపు వెళ్తుండగా ఈ ఘటన జరిగింది. హొసమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వారిని జహీరాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. హొప్రమాదానికి గల పూర్తి కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది..

# ములుగు మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా.



**అభివృద్ధి పనులకు ప్రజలు సహకరించాలి.**
**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్న....**
**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.**

**ములుగు, నేటిధాత్రి:** నూతనంగా ఏర్పడిన ములుగు మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని, అభివృద్ధి పనులకు ప్రజలు సహకరించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 99 రోజులు నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో శనివారం ములుగు మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో మంత్రి ధనసరి అనసూయ సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఇప్పటికే పలు అభివృద్ధి పనులు చేశామని, పలు అభివృద్ధి పనులకు ఇప్పటికే 15 కోట్ల రూపాయలతో టెండర్లు జరిగాయని తెలిపారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని, ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు వెంటనే ఇండ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ములుగు మున్సిపాలిటీ చైర్మన్ చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగకల్యాణి, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఆసియా షాహిన్ రియాజ్ మీర్జా, 5వ వార్డు కౌన్సిలర్ గుగ్గిళ్ళ దివ్య సుజన్, వార్డుల కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా లింగాల తిరుపతి



**నడికూడ, నేటిధాత్రి:** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నడికూడ మండలం కౌకొండ గ్రామానికి చెందిన లింగాల తిరుపతిని నియమించినట్లు తెలంగాణ ఉద్యమకారుల ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు భాష బోయిన రవీందర్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘం యొక్క నిబంధనలకు లోబడి సంఘ సభ్యులను విస్తరించుకుంటూ తెలంగాణ ప్రజల,అలాగే ఉద్యమకారుల ఆకాంక్షలను నెరవేర్చుటకు రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం కొరకు ఆత్మగౌరవం సంక్షేమం కొరకు కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకీ బాధ్యతను అప్పగించిన జిల్లా అధ్యక్షులు రవీందర్ యాదవ్ కు అలాగే నా నియమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# జంగేడు హెల్త్ సబ్ సెంటర్ ను సందర్శించిన మున్సిపల్ చైర్మన్



**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని 14వ వార్డు జంగేడు ప్రాథమిక హెల్త్ సెంటర్ ను మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ తనిఖీ చేశారు ఈ సందర్భంగా వారిని 14వ వార్డు కౌన్సిలర్ మాకోటి శ్వేత ప్రభాకర్ చైర్మన్ వైస్ చైర్మన్ ను ఘనంగా సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి వైద్యులు అందుబాటులో ఉండి నిరంతరం పర్యవేక్షణలో ఉండాలి అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో వైద్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# రోడ్డు అక్రమణాలపై సమగ్ర విచారణ జరపాలి

## అక్రమణలు తొలగించి దోషులు ఎంతటి వారైనా ప్రజా కోర్టులో శిక్షించాలి- పైడిపల్లి రాజు




**కరీంనగర్, నేటిధాత్రి:** కరీంనగర్ నగరంలో కొందరు ప్రజాప్రతినిధులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ రోడ్లను ప్రభుత్వ ఆస్తులను అక్రమలకు గురిచేసారని వీరిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించి ప్రభుత్వం ఆస్తిని స్వాధీనం చేసుకోవాలని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈసందర్భంగా పైడిపల్లి రాజు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా కరీంనగర్ నగరాన్ని ప్రజాప్రతినిధులే ప్రభుత్వ ఆస్తులను కబ్జాలు చేస్తూ జైలుకు పోయారని అయినా వీరి వక్రబుద్ధి మారడం లేదని ప్రభుత్వ ఆస్తులను, రోడ్లను కబ్జా చేస్తూ ప్రజాధనాన్ని కొల్లగొట్టుతున్న పట్టించుకునే అధికారులు జిల్లాలో లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. నూతనంగా ఎన్నికైన మేయర్ కు చిత్తశుద్ధి ఉంటే వెంటనే కబ్జాలకు గురైన స్థలాలను కాపాడాలని రామచంద్రాపూర్ కాలనీ భగత్ నగర్ లో రోడ్లను మూసేసి భవనాలు నిర్మించారంటే ఎంత స్థాయిలో కబ్జాలు జరుగుతున్నాయో అర్థం చేసుకోవాలని కబ్జాల వైపు మున్సిపల్ అధికారులు కన్నెత్తి చూడకపోవడం చూస్తుంటే వారి అవినీతి ఎంత ఉందో అర్థం చేసుకోవాలన్నారు. గతంలో ఒక లెక్క ఇప్పుడు ఒక లెక్క అని ఊక దంపుడు ఉపన్యాసాలు ఇచ్చిన బండి సంజయ్ కి కబ్జాలు కనబడడం లేదా అని ప్రశ్నించారు. ఆక్రమనలకు అవినీతి పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని చెప్పిన బండి సంజయ్ రామచంద్రాపూర్ కాలనీ, భగత్ నగర్ లో తమ పార్టీ ప్రజా ప్రతినిధులు చేసిన కబ్జాపై మాట్లాడాలన్నారు. నగర పాలక సంస్థ పరిధిలో ఖాళీ స్థలాలకు ఇంటి నెంబర్లు వేసి అమ్మిన చరిత్రఉందని, చెరువులు, కుంటలను, పరంపోగు భూములను మాయం చేసిన ప్రజాప్రతినిధులు ఉన్నారని రానున్న కాలంలో వీటన్నింటిని బహిర్గతం చేసి ప్రజా ఆందోళన చేపడుతామని పైడిపల్లి రాజు హెచ్చరించారు.

# గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగాపెన్నులు ప్యాడ్లుపంపిణీ కార్యక్రమం



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండలం మండపల్లి గ్రామంలో స్థానిక ప్రభుత్వ పాఠశాలలో పెన్నులు.ప్యాడ్లుపంపిణీ చేశారు.. ఈ సందర్భంగా తంగళ్ళపల్లి మండలం మండపల్లి గ్రామంలో. సిరిసిల్ల నియోజకవర్గం ఎమ్మెల్యే కేటీ రామారావు చిరు కానుకగా అందిస్తున్న గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా పెన్నులు ప్యాడ్స్ అంద.జేయడంతో పాటు. ముందుగా. టెన్త్ విద్యార్థులకు కేటీ రామారావు శుభాకాంక్షలు తెలుపుతూ ఆత్మవిశ్వాసంతో ఒత్తిడి లేకుండా పరీక్ష రాసి విజయం సాధించాలని విద్యార్థులందరికీ ఈరోజు మండేపల్లి గ్రామంలో స్థానిక. Z.P.H.S. పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు. పదవ తరగతి వార్షిక పరీక్షలు. రాయ.బోతున్న.ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు. బి ఆర్ ఎస్. వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కేటీ రామారావు. ముందుగా పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు. పెన్నులు. ప్యాడ్స్ లు. పంపించి వారికి అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో . ప్రధానోపాధ్యాయులు వాసు.దేవారావు. దేవేందర్ రావు. మల్లికార్జున్. విమల. ఆంజనేయులు. టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నక్క రవి.బి ఆర్ ఎస్ నాయకులు. మండేపల్లి మాజీ సర్పంచ్ గడప శివ జ్యోతి. తంగళ్ళపల్లి దేవయ్య. మాజీ ఎంపిటిసి. మాజీ ఉపసర్పంచ్ ధర్మారెడ్డి. నాగరాజు. వార్డు సభ్యుడు. ప్రభుదాస్. మల్లేశం. కిషన్ గౌడ్. రాగి పెల్లి కృష్ణారెడ్డి. ప్రశాంత్. తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులతో కలిసి భోజనం, నాణ్యతపై సంతృప్తి



**జహీరాబాద్, నేటిధాత్రి:** న్యాల్కల్ మండలంలోని రామతీర్థం గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పాఠశాల విద్యార్థుల చదువు స్థాయి, క్రమశిక్షణ, లక్ష్య సాధనపై ఉపాధ్యాయులతో చర్చించారు. ప్రభుత్వ పాఠశాలల్లో కల్పించిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని, పరిశుభ్రత, పోషకాహారం, విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు మాధవి, యువ నాయకులు సందీప్, శ్రీకాంత్, గ్రామస్తులు గోరేమియా, సంజీవులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంబరాలు



## వివిధ రంగాల్లో ఉన్న మహిళలకు సత్కారాలు

**సిరిసిల్లటౌన్, నేటిధాత్రి:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈరోజు సిరిసిల్ల జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో భాగంగా రాజకీయంగా మహిళా మణులు, మహిళ సర్పంచ్లు, ఉపసర్పంచ్లు, వార్డు కౌన్సిలర్లు మరియు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు.కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కామిని వనిత మాట్లాడుతూ... సమావేశంలో మహిళల సాధికారత, సమాజంలో వారి పాత్ర గురించి అంతా ఇంతా చెప్పలేము అని అలాగే మహిళల అభివృద్ధి కోసం నిత్యం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించేందుకు స్వయం సహాయక సంఘాల ప్రోత్సాహం, విద్యా అవకాశాలు, ఆరోగ్య పరిరక్షణ వంటి అంశాలపై చర్చించారు.అదే విధంగా మహిళల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన పథకాలు, మహిళలకు సమాన హక్కులు, ఉద్యోగ అవకాశాలు కల్పించడం, రాజకీయాల్లో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడం వంటి విషయాలను కూడా సమావేశంలో ప్రస్తావించారు. మహిళలు ప్రతి రంగంలో ముందుకు రావాలని, సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని నాయకులు పిలుపునిచ్చారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల సేవలను గుర్తుచేసుకుంటూ వారికి అభినందనలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఏం సి చైర్మన్, టౌన్ అధ్యక్షురాలు వెలుముల స్వరూప, జిల్లా ప్రధాన కార్యదర్శి కోడం అరుణ, వైస్ ప్రెసిడెంట్ రోజా సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు మడుపు శ్రీదేవి, అన్ని మండలాల అధ్యక్షురాలు, జిల్లా కార్యవర్గం టౌన్ కార్యవర్గం అందరూ కూడా కాంగ్రెస్ మహిళా సోదరీమణులు అందరు కూడా పాల్గొనడం జరిగినది.

# మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క గార్ల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపిన



**ఏటూరునాగారం, నేటిధాత్రి:** మంత్రి సీతక్క గారి చొరవతో రెండున్నర కోట్ల రూ. నిధులతో మంజూరైన నూతన సీసీ రోడ్డు పనులను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించిన సందర్భంగా ములుగు డీసీసీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ గారి సూచనమేరకు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆ మండల ఇంచార్జి ఇర్సవడ్ల వెంకన్న గారి ఆధ్వర్యంలోఏజెన్సీ ప్రాంత ప్రజల అభివృద్ధి అభ్యున్నతకై ములుగు నియోజకవర్గానికి నిధుల వరద కురిపిస్తున్న మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క గారు ముక్కెర లాలయ్య ఇంటి నుండి కరకట్ట వరకు సీసీ రోడ్ ఆ సైడ్ డ్రైనేజీ పనులు ప్రజల అవసరాలకు తగ్గట్టుగా అభివృద్ధి పనులు చేస్తున్న మంత్రి సీతక్క గారి కృషి పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు,ధన్యవాదాలు తెలుపుతున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్,మండల నాయకులు చిటమట రఘు,ఆత్మ చైర్మన్ కర్ల అరుణ,జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య,మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య,మాజీ జడ్పీటీసీ ఎండీ వలియాభి-సలీం,సీనియర్ నాయకులు,జిల్లా, బ్లాక్,మండల,గ్రామ నాయకులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు....

# గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ దివాకర



**ములుగు, నేటిధాత్రి:** విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలోని పలు విభాగాలను పరిశీలించి, విద్యార్థులతో నేరుగా ముచ్చటించారు. తనిఖీలో భాగంగా ఆయన పరిశీలించిన తరగతి గదులకు వెళ్లిన కలెక్టర్, విద్యార్థుల బోధనాంశాలను అడిగి తెలుసుకున్నారు. గణితం, సైన్స్ వంటి విషయాల్లో విద్యార్థుల నైపుణ్యాన్ని పరీక్షించారు. ఉపాధ్యాయులు సిలబస్ను సకాలంలో పూర్తి చేయాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని సూచించారు. గోడపై ఉన్న మ్యాథ్స్ చార్టులను గమనించి, ఉన్నత విద్యా ప్రమాణాలపై చర్చించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం, తాగునీరు మరియు హాస్టల్ వసతులపై కలెక్టర్ ఆరా తీశారు. మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని వార్డెన్ను ఆదేశించారు. పాఠశాల ఆవరణను, తరగతి గదులను శుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు ఇతర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కలెక్టర్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

# మహిళా దినోత్సవ వేడుకల్లో సర్పంచ్ కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు గారు



**ఏటూరునాగారం, నేటిధాత్రి:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏటూరునాగారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినుల సాదర ఆహ్వానం మేరకు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గౌరవనీయులు శ్రీమతి కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు గారు ముఖ్య అతిథిగా హాజరై వేడుకలకు ప్రత్యేక వన్య చేకూర్చారు. ఈ సందర్భంగా కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు గారు మాట్లాడుతూ, మహిళలు సంకల్పిస్తే సాధించలేనిది ఏదీ లేదని చాటిచెప్పారు. "ఆడపిల్లలు ఆత్మవిశ్వాసాన్ని ఆభరణంగా ధరించి, ఉన్నత చదువులతో సమాజంలో తమకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సాధించుకోవాలి" అని ఆకాంక్షించారు. విద్యార్థినులు స్వయంగా ఆహ్వానించి, ఇంతటి గౌరవాన్ని అందించడం తనను ఎంతో సంతోషంగా ఉందని ఆమె పేర్కొన్నారు. మహిళా దినోత్సవ స్మృతిని శాశ్వతంగా ఉంచేలా, సర్పంచ్ గారు కళాశాల ప్రధాన ద్వారం ఎదుట మొక్కలు నాటారు. ప్రతి విద్యార్థిని పర్యావరణ పరిరక్షణను ఒక బాధ్యతగా స్వీకరించాలని, ప్రకృతిని ప్రేమిస్తూనే ప్రగతి పథంలో సాగాలని పిలుపునిచ్చారు. కళాశాల విద్యార్థినులకు నిరంతరం స్ఫూర్తిగా నిలుస్తున్న సర్పంచ్ గారిని కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది మరియు వందలాది మంది విద్యార్థినులు పాల్గొని అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎండి ఖాజా పాషా, తాడూరి రఘు, కర్ర రవీందర్, కుమ్మరి చంద్రబాబు, జాడి బోజారావు, కొండాయి చిన్ని, దేపాక శ్రీరాములు, వావిలాల రామ్ నర్సయ్య, కటుకూరి రాఖి, సాగర్, తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



## కేసముద్రం విలేజ్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**కేసముద్రం, నేటిధాత్రి:** కేసముద్రం మున్సిపాలిటీలోని విలేజ్ ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు పాఠశాల నిర్వహణ బాధ్యతలు స్వీకరించి మండల విద్యాధికారిగా, ప్రధానోపాధ్యాయులుగా,ఉపాధ్యాయులుగా మరియు ఇతర బాధ్యతలను చేపట్టి ఒకరోజు పాటు పాఠశాల కార్యకలాపాలను నిర్వహించారు. డి ఈ ఓ గా బానోతు సూర్య తేజ, ఎం ఈ ఓ గా గట్ల మనీషా,ప్రధానోపాధ్యాయులుగా గుండెబోయిన సుస్మిత, ఉపాధ్యాయులుగా లకావత్ ఇందు, గుండెల బిందు, బట్టి దివ్య, భూక్య ధీరజ్, నిమ్మల శ్రీ వేణి, మహమ్మద్ రెహనా, మహమ్మద్ రియాజ్, లకావత్ చరణ్, అటెండర్ గా కోడి రాకేష్ విధులు నిర్వర్తించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తరగతులు బోధించడం, అసెంబ్లీ నిర్వహించడం మరియు పాఠశాల వ్యవహారాలను సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుర్నా హరినాథ్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో మంచి నాయకులుగా ఎదగడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులందరికీ చికెన్ కూరతో మధ్యాహ్న భోజనం అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుండు సురేందర్, వీసం నర్సయ్య, వెలమాల భాస్కర్ భాస్కర్, , అప్పాల నాగరాజు విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారికి మార్గదర్శనం చేశారు.

# బ్రహ్మోత్సవాలలో రెండవ శనివారం పూజలు.



**కేసముద్రం, నేటిధాత్రి:** కేసముద్రం మండలంలోని తాళ్ల పూసపల్లి గ్రామంలోని స్వయంభూ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవ శనివారం లక్ష పుష్పాలతోలతో సహస్ర నమార్చన పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు గంప లక్ష్మణాచార్యులు, గంప శ్రావణ్ కుమారాచార్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం స్వామీ వారికి తెలుగు నామ సంవత్సరం ఉగాదికి ముందు నాలుగు శనివారాలు బ్రహ్మోత్సవాలలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని తెలిపారు. గ్రామం నుండే కాకుండా మండలం చుట్టూ ప్రక్కల గ్రామాల నుంచి ప్రజలు తండోపతండాలుగా తరలి వచ్చి పూజలు నిర్వహిస్తారాన్నారు. గతంలో ఇక్కడ స్వామీ వారి దేవాలయం చుట్టూ ఎడ్ల బండ్లు కూడ తిరిగేవని, నాలుగు వారాలు పండుగ వాతావరణం ఉండేదని, కోరిన కోర్కెలు తీర్చే దేవుడిగా ప్రజలు కొలుస్తారని అన్నారు. ప్రస్తుతం అలాంటి పరిస్థితులు లేవని, పాలకులు దేవాలయానికి పూర్వ వైభవం తీసుకురావడానికి కృషి చేయాలని కోరారు,

# యాదాద్రి జిల్లాలో 99 రోజుల ప్రగతి ప్రణాళిక



**యాదాద్రి, నేటిధాత్రి:** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం నాగినేనిపల్లి గ్రామనికి గౌరవనీయులు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి గారు గ్రామాన్ని సందర్శించి గ్రామంలో జరుగుతున్నటువంటి 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించి, నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇల్లులు పరిశీలన. మరి ముఖ్యంగా గ్రామంలో గత 3 నెలల నుండి సిబ్బంది జీతాలు పడకపోవడం వలన ఇబ్బంది పడుతున్న విషయం పైన, లో-వోల్టేజ్ కరెంట్ వలన ఉదయం పూట కనీసం ఫ్యాన్లు తిరగకపోవడం,వాటర్ ఫిల్టర్ నడకపోవడం వలన ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయాన్ని,ఇంద్రమ్మ ఇల్లులు పూర్తయిన వారికి చివరి విడత పెండింగ్లో ఉన్న బిల్లులు మంజూరు చేయాలని,గ్రామానికి మరొక నూతన బస్సు నడపాలని,గ్రామంలో చాలామంది నిరుపేదలకు ఇండ్లు రానందుకు మరొక 50 ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేయాలని గ్రామపంచాయతీ పాలకవర్గం తరఫున వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గౌరవ కలెక్టర్ గారు సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కారం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

# ప్రభుత్వ పథకాలు విజయ వంతం అయ్యేలా కృషి చేయాలి



## ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందాలి
## అభివృద్ధి సమన్వపర్య వేక్షణ కమిటీ (దిశ) సమావేశం

**శాయంపేట, నేటిధాత్రి:** హన్మకొండలోని కలెక్టర్ కార్యా లయం (ఐ.డి.ఓ.సి)లో నిర్వ హించిన జిల్లా అభివృద్ధి సమ న్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం ఎంపీ కడి యంకావ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమా వేశంలో భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారా యణరావుపాల్గొన్నారు. సమావేశంలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాల పురో గతి, ప్రజ లకు అందుతున్న సేవలపై అధికారులు వివరా లు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ శాయంపేట మండలంలోని ప్రభుత్వ గురుకుల మరియు ప్రభుత్వ పాఠశాలలో టాయి లెట్స్ అంతర్గతశీ లేకుండా ,కోతుల బెడద లేకుండా , కిచెన్ షేడ్స్ నిర్మాణం చేయా లని, డ్రింకింగ్ వాటర్ సమస్య లేకుండా చూడాలని, అదే విధంగా మండలంలోని గ్రామాలలో మిషన్ భగీరథ నీటి సమస్య లేకుండా,అభివృద్ధి కార్యక్ర మాలు వేగవంతంగా అమలు చేయాలని, ప్రజలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా పలు అభివృద్ధి పనులపై చర్చించి సంబంధిత అధికారు లకు తగిన సూచనలు చేశా రు. ఈ సమావేశంలో దిశ వైస్ చైర్మన్ బండా ప్రకాష్ ,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య వరంగల్ మేయర్ గుండు సుధారాణి , కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి జిల్లా కలెక్టర్ చాహత్ బాజిపై , జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధు లు మరియు సంబంధిత విభా గాల అధికారులు పాల్గొన్నారు.

# లింగ వివక్ష లేని సమాజం నిర్మాణం కావాలి.



## రాజకీయ రంగాలలో మహిళా ప్రాతినిధ్యం పెరగాలి.

**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ మండలంలోని ఖాసింపూర్ గ్రామంలో మహిళా కాంగ్రెస్ అధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ ముందస్తు ఉత్సవాలు జరుపుకున్నారు.. ఈ కారీక్రమంలో కేక్ కట్ చేసి ఒకరి కొకరు తినిపించుకోవడం జరిగింది. తదనంతరం కరిక్రమంలో పల్గొనడానికి విచ్చేసిన మహిళల్ని ఉద్దేశించి మాట్లాడిన జహీరాబాద్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా మహిళలకు మద్దతుగా ఎవరు రానక్కరలేదు. వాళ్ళకు ఒక గళం ఉంది. దాని ఉ పయోగించు కోడానికి ముందుకు వచ్చినప్పుడు సాధికారత సాధించినట్లే .అన్ని రంగాలలో అడుగు పెట్టాలి ఇంకా మనల్ని వెనకకు లాగుతోంది ఏంటో తెలుసుకోవాలి ?ఆత్మ విశ్వాసం, ఆత్మ గౌరవం కోరడం, ఏ సమస్య ఎదురైన నిబ్బరంగా ఎదుర్కుంటూ ముందుకు వెళ్ళండి-ప్రతి సవాలూ మనలో ధైర్యాన్ని నింపుతుంది. కొత్త విషయాలు నేర్పుతుంది అంతేకాని నావల్ల ఏమీకాదు. నేనేమీ చేయలేను అని ఊరుకుంటే అక్కడే ఉండిపోతాం అలాగే నేర్చుకోవడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉ ండండి మన హక్కులు బాధ్యతలను గ్రహిస్తూ, శక్తియుక్తులను ఆవిష్కరిస్తూ సాగడమే అసలైన మహిళా సాధికారత. ఈ కారీక్రమంలో మహిళా కాంగ్రెస్ ముఖ్య నాయకురాలు చంద్రకళ, స్వప్న, ఈశ్వరమ్మ, భాగ్యలక్ష్మి, బుజ్జమ్మ, పారమ్మ, వినోద, భరతమ్మ, సిద్దమ్మ, సువర్ణ, సురేఖ, సంగమ్మ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గౌతమ్ మోడల్ స్కూల్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



## ముఖ్య అతిథులుగా డీఎస్పీ రాంబాబు, అకాడమిక్ కోఆర్డినేటర్ శివకుమార్
## చిన్నారుల విజయానికి ఘన సత్కారం

**శేరిలింగంపల్లి, నేటిధాత్రి:**
కొండాపూర్‌లోని గౌతమ్ మోడల్ స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శనివారం అంగరంగ వైభవంగా జరిగాయి. పాఠశాల విద్యార్థులు తమ తొలి విద్యా మెట్టును అధిరోహించి పై తరగతులకు వెళ్తున్న తరుణంలో నిర్వహించిన ఈ వేడుక కంటికి పండువగా సాగింది.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన డీఎస్పీ రాంబాబు మాట్లాడుతూ..
చిన్నారులకు చిన్న వయసులోనే ఇటువంటి
ప్రోత్సాహకాలు అందించడం వల్ల వారిలో
ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, క్రమశిక్షణతో కూడిన విద్యతోనే గొప్ప భవిష్యత్తు సాధ్యమని పేర్కొన్నారు.
అకాడమిక్ కోఆర్డినేటర్ శివకుమార్ మాట్లాడుతూ..
విద్యార్థుల సమగ్ర వికాసానికి పాఠశాల
యాజమాన్యం తీసుకుంటున్న శ్రద్ధను కొనియాడారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రావంతి మరియు పీపీటీ ఇన్‌చార్జ్ నళిని కొండ సమక్షంలో విద్యార్థులకు




పట్టాలు మరియు ప్రశంసా పత్రాలను అందజేసి ఘనంగా సత్కరించారు. తమ పిల్లల తొలి విజయాన్ని చూసి తల్లిదండ్రులు ఎంతో గర్వంగా, ఆనందంగా భావించారు. ఈ వేడుకలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వ్యవసాయ కూలీల హక్కుల కోసం పోరాడుదాం.

## మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య.



**కారేపల్లి, నేటిదాత్రి:** దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రధాని మోడీ పాలనలో దేశ ఆర్థిక పరిస్థితి రోజురోజుకు కూచించుకు పోతుంది అని. రూపాయి విలువ రోజురోజుకు దిగజారిపోయి సంక్షోభం వైపు పరుగులు తీస్తుందని. ఆదాని అంబానీ లాంటి కుబేరులు మరింత పెరిగిపోతూ సంపన్నులుగా మారిపోతున్నారని. పేదలు మాత్రం కటిక దరిద్రంలోకి నెట్టబడుతున్నారని అర్ధాకలితో అలమటిస్తూ అన్నమో రామచంద్ర అంటూ దేహరించాల్సిన పరిస్థితి ఈ దేశ ప్రధాని వ్యవసాయ కూలీలు రైతాంగ కార్మిక వర్గం లాంటి అన్ని వర్గాలపై తన దాడిని ఎక్కిపెట్టిందని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య అన్నారు. అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఏఐపీకే ఎంఎస్ ఖమ్మం డివిజన్ ప్రథమ మహాసభ కారేపల్లి మండలం టేకులగూడెం గ్రామంలో అమరుడు లక్ష్మీనరసు నగర్ లో కూరాకుల నరసయ్య అధ్యక్షతన జరిగింది. మా సభకు ముందుగా డివిజన్ అధ్యక్షులు కూరాకుల నరసయ్య జండా ఆవిష్కరించారు ఈ మహాసభకు ప్రారంభ ఉపన్యాసకులుగా గుమ్మడి నరసయ్య పాల్గొని మాట్లాడుతూ పార్లమెంటు సాక్షిగా అనేక చట్టాలను మార్చి కొత్తవి చేసి ప్రజలను పీడిస్తుందని. యాట రెండు కోట్ల ఉద్యోగాల మాట అటకెక్కిందని. నల్లధనం తెచ్చి ప్రతి కుటుంబానికి 15 లక్షలు ఖాతాలో వేస్తామని ప్రజలను దగా చేసిన ప్రధానిగా మోడీ నిలిచారని. నిత్యవసర సరుకుల ధరలు రోజురోజుకు ఆకాశాన్ని అంటుతున్న పట్టించుకున్న పాపాన పోలేదని. భారతదేశం వెలుగు పోతుందని తెగ ప్రచారం చేసుకుంటున్నా భారత పాలకులు ఆకలి సూచికల్లో 127 దేశాల్లో 105వ స్థానంలో ఉన్నదని అంటే మన పరిస్థితి ఏంటో అర్థం అవుతుందని గుమ్మడి నరసయ్య అన్నారు. ఈ మహాసభలో




కార్యదర్శి కే లో పాపారావు కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టారు. వివిధ కారణాలతో రైతాంగ కార్మిక పోరాటాలలో అమృతం పొందిన అమరవీరులకు సంతాపం తెలియజేశారు. మహాసభలో ఖమ్మం డివిజన్ అధ్యక్షునిగా కూరాకుల నరసయ్య ఉపాధ్యక్షులుగా చల్ల రాజు ప్రధాన కార్యదర్శిగా కే లోతు పాపారావు సహాయ కార్యదర్శిగా కోడెం సీతారాములు కోశాధికారిగా ఎస్ కె హుస్సేన్ బి తో పాటు 16 మందిని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నది. మహాసభ కొత్తగా తెచ్చిన విబిజి రాంజీ పథకాన్ని రద్దుచేసి. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా అమలు చేయాలని. 200 రోజులు పని దినాలు కల్పించాలని. ఎలాంటి షరతులు లేకుండా రోజుకు 600 రూపాయల వేతనం ఇవ్వాలని. 12 వేల రూపాయల జీవన భృతి వెంటనే ఇవ్వాలని మహాసభ తీర్మానించనైనది. మార్చి 24 25 తేదీలలో కామారెడ్డిలో ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సభ అభిప్రాయపడింది. ఈ కార్యక్రమంలో ఏఐపీకేఎంఎస్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండెల వెంకయ్య ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు సిపిఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి టి ఝాన్సీ టేకులగూడెం సర్పంచ్ గుమ్మడి సందీప్ ఏఐపీకే ఎంఎస్ నాయకులు చల్ల రాజు రావుల నాగయ్య మేక రామనాథం పొట్లపల్లి కృష్ణ కోడం సీతారాములు గుమ్మడి ఎర్రయ్య గుమ్మడి సరోజిని అనసూర్య సీత సమ్మక్క సత్తిరెడ్డి సక్రు రాము రమణ తదితరులు.

# అగ్నిమాపకాలపై విద్యార్థులకు అవగాహన.



## ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్.

**ఏటూరునాగారం, నేటిధాత్రి:** ఏటూరు నాగారం మండల కేంద్రంలోని శ్రీ వివేకానంద విద్యానికేతన్ పాఠశాలలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా శనివారం రోజున కరస్పాండెంట్ పెండ్యాల ప్రభాకర్ అధ్యక్షతన డిస్టిక్ ఫైర్ ఆఫీసర్ నాగరాజు ఆధ్వర్యంలో అగ్నిమాపకాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం కోసం ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ అగ్ని ప్రమాదాల నివారణకు ఎలక్ట్రికల్ పరికారాలను జాగ్రత్తగా వాడాలని, గ్యాస్ సిలిండర్లను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని అగ్నిమాపిక పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలని ఏదైనా విపత్తు జరిగినప్పుడు వన్ జీరో వన్ కు ఫోన్ చేయాలని, వంట గదిలో వంట చేసేటప్పుడు గమనిస్తూ ఉండాలని, వంట పూర్తయిన తర్వాత సిలిండర్ను ఆఫ్ చేయాలని, ఇంట్లో గాని ఆఫీసులో గాని అగ్నిమాపక యంత్రాలను ఉపయోగించాలని అన్నారు. సిలిండర్లో మంటలు వచ్చినప్పుడు బకెట్ సహాయంతో కప్పివేయాలని అప్పుడు మంటలు ఆరిపోతాయని విద్యార్థులతో ప్రాక్టికల్ గా చేపించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పెండ్యాల ప్రభాకర్, నగావత్ కిరణ్ ప్రధానోపాధ్యాయురాలు అశ్విని జ్యోతి, అనూష, శ్రావణి, పుష్పలత, జబీనా, నాగేంద్రమ్మ, మాధవి, అక్షయ, ఫైర్ సిబ్బంది పి.శ్రీనివాస్, సి. హెచ్ రవికుమార్ ఆర్ అనిల్ ఎన్. శ్రవణ్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వనపర్తి లో ఆక్రమణలను కూలగొట్టాలి చైర్మన్ కు వినతిపత్రం



## ఐక్యవేదిక అధ్యక్షులు డాక్టర్ సతీష్ యాదవ్

**వనపర్తి, నేటిదాత్రి:** వనపర్తి జిల్లా కేంద్రంలో రోడ్డును ఆక్రమించుకున్న వారికి నోటీసులు ఇచ్చి కూలగొట్టాలని స్థలాన్ని మున్సిపాలిటీ కి స్వాధీనశీ చేసుకోవాలని జిల్లా అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు డాక్టర్ సతీష్ యాదవ్ వనపర్తి మున్సిపల్ చైర్మన్ మీడీదొడ్డి మాధవి రమేష్ కు ఆమె నివాసంలో కలిసి వినపత్రం ఇచ్చామని సతీష్ యాదవ్ తెలిపారు కర్నూల్ రోడ్డులో పానగల్ రోడ్డులో రోడ్డు చిన్నదిగా ఉన్నదని తరచు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఇంతవరకు కూలగొట్టలేదని ఆయన ఫిర్యాదు చేశారు వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి ఆదేశాలు పరిగణలోకి తీసుకొని విది విధానాలు రూపొందించి వెంటనే రోడ్ల విస్తరణ పనులు ఆక్రమణాలను కూల గొట్టాలని ఆయన కోరారు అదేవిధంగా వనపర్తి పట్టణంలో పార్కుల స్థలాలు కబ్జాల కు గురయ్యాయని కొంతమంది రోడ్ల పక్కన మోరీలపై షెడ్లు నిర్మించి అద్దెలకు ఇచ్చారని మోరీలపై రేకుల షెడ్లు వేశారని వాటిని తొలగించాలని ఆయన కోరారు రోడ్ల విస్తరణలో నష్టపోయిన బాధితులను ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు వనపర్తి లో ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకున్న వారికి జరిమానాలు విధించాలని ఆయన కోరారు పాత మార్కెట్ యార్డులో సమీకృత షాపింగ్ కాంప్లెక్స్ ను టెండర్లు నిర్వహించి అద్దెలకు ఇవ్వాలని ప్రజలకు వినియోగంలోకి తీసుకురావాలని అదేవిధంగా చిన్న కిరాణం వ్యాపారస్తులకు స్వల్ప అద్దె కు ఇవ్వాలని కోరారు కమాన్ చౌరస్తా ఎన్టీఆర్ విగ్రహం దగ్గర రోడ్డు చిన్నదిగా ఉండడం వల్ల సంత ప్రతి ఆదివారం ఉంటుందని ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు పాత మార్కెట్ యార్డ్ సమీకృత షాపింగ్ కాంప్లెక్స్ కూరగాయల వ్యాపారులకు చిన్న కిరాణా వ్యాపారులకు అక్కడ వ్యాపారం చేసుకొనుటకు షాపులు ఇప్పించాలని ఆయన కోరారు రాజీవ్ చౌక్ నుండి రాజావారి పాలిటెక్నిక్ కళాశాల వివేకానంద చౌరస్తా నుండి కర్నూల్ రోడ్డు వరకు రోడ్డు సెంటర్ నుండి అటు ఇటు ఎవరికి నష్టం జరగకుండా ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఆక్రమణలను కొలగొట్టాలని ఆయన చైర్మన్ కి ఇచ్చిన వినతి పత్రంలో కోరారు అదేవిధంగా మున్సిపాలిటీలో పెండింగ్ లో ఉన్న కార్మికులకు జీతాలు ఇవ్వాలని ఆయన కోరారు పట్టణ అభివృద్ధికి సహకరించాలని చైర్మన్ ను కోరారు చట్టంలో అందరు సమానులేనని అక్రమ ఆక్రమణలపై మున్సిపల్ లో కమిషనర్ తో చర్చించి ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆదేశాలను పరిగణంలోకి తీసుకొని తొలగించాలని ఆయన కోరారు ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కొత్త గొల్ల శంకర్ వెంకటేశ్ చంద్రశేఖర్ దయనంద్ ముదిరాజ్ రామస్వామి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఓటమి వచ్చిన ప్రజల వైపే అడుగులు



## భాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం,సరుకుల వితరణ కార్యక్రమాలు
## ప్రజల కష్టాలలో ముందుంటున్న మాజీ కౌన్సిలర్ రజిని నవీన్

**పరకాల, నేటిధాత్రి:** గెలిచినా ఓడినా ప్రజా సేవే తమ లక్ష్యమని,ప్రజలే తమకు దైవమని పరకాల మాజీ కౌన్సిలర్ శనిగరం రజినీ నవీన్ అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పరకాల పట్టణంలోని 17వ వార్డు నుండి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా శనిగరం రజినీ నవీన్ పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో కేవలం ఒకే ఒక్క బ్యాలెట్ ఓటుతో ఓడిపోయినప్పటికీ ఆయన నిరాశ చెందకుండా ప్రజల మధ్యనే ఉండి సేవ కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా రజినీ నవీన్ మాట్లాడుతూ రాజకీయాల్లో గెలుపు,ఓటములు సహజమని తెలిపారు. ప్రజల కోసం పని చేయడమే తమ అసలు లక్ష్యమని చెప్పారు. ప్రజలు చూపిన ఆదరణ,విశ్వాసం తనకు మరింత బాధ్యతను కలిగించిందని అన్నారు. గతంలో తాము పరకాల పట్టణంలోని 13వ వార్డు కౌన్సిలర్‌గా పనిచేసి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేశామని ఆయన



తెలిపారు. తమ సేవలను గుర్తించిన ప్రజలు రిజర్వేషన్‌లో భాగంగా 17వ వార్డులో పోటీ చేయాలని కోరడంతో పాటు పార్టీ ఆదేశానుసారం ఎన్నికల బరిలోకి దిగినట్లు పేర్కొన్నారు. అయితే ఎన్నికల్లో కేవలం ఒకే ఓటు తేడాతో ఓటమి చెందినప్పటికీ ప్రజలపై ఉన్న నమ్మకం ఏమాత్రం తగ్గలేదని ఆయన అన్నారు. తమకు ఓటు వేసిన వారే కాకుండా ఓటు వేయని ప్రజల కోసం కూడా సమానంగా సేవ చేస్తానని తెలిపారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉండటం తన బాధ్యతగా భావిస్తున్నానని వార్డు ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించే దిశగా నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఇటీవల 17వ వార్డులో మరణించిన కుటుంబాలను స్వయంగా పరామర్శించి వారికి ధైర్యం చెప్పడమే కాకుండా అవసరమైన సహాయం కూడా అందిస్తున్నారు. ఓడిపోయిన అభ్యర్థి అయినప్పటికీ ప్రజల పట్ల చూపుతున్న ఈ స్పందన చర్చనీయమైంది. ప్రజా సమస్యల విషయంలో వెంటనే స్పందిస్తూ ప్రజల మధ్య ఉండడం ఆయన నాయకత్వ లక్షణాన్ని చూపిస్తోందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల్లో ఓటమి వచ్చినప్పటికీ ప్రజా సేవలో వెనుకడుగు వేయకపోవడం అభినందనీయమని వార్డు ప్రజలు చెబుతున్నారు. ప్రజల పట్ల ఆయన చూపుతున్న అంకితభావం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి నాయకులు ప్రజాక్షేత్రంలో ముందుకు సాగాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రాబోయే రోజుల్లో కూడా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజల మధ్యనే ఉంటానని మాజీ కౌన్సిలర్ శనిగరం రజినీ నవీన్ తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడమే తమ ప్రధాన లక్ష్యమని వారు స్పష్టం చేశారు.

# షార్ట్ సర్క్యూట్‌తో మెడికల్ స్టోర్లో అగ్ని ప్రమాదం



**జమ్మికుంట, నేటిధాత్రి:** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయం పక్క వీధిలో గల శ్రీదేవి ఫార్మసీ మెడికల్ స్టోర్ లో శనివారం రోజున విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల మెడికల్ స్టోర్ లోని ఫ్రిడ్జ లో మంటలు చెలరేగి మెడికల్ స్టోర్ పూర్తిగా దగ్ధమైంది ప్రమాదం జరిగిన సమయంలో షాపు యజమాని జడల పండరి అందుబాటులో లేకపోవడం వల్ల ప్రక్కన నివసిస్తున్న వారు షాప్ యజమాని ఇంటి నుంచి మరో తాళపు చెవి తెప్పించి షాప్ తెరిచి ఎగసిపడుతున్న మంటలను బకెట్ల ద్వారా నీళ్లు చల్లి మంటలను అదుపు చేయడం జరిగింది మెడికల్ స్టోర్ లో మందులు చాలా వరకు దగ్ధం కాగా మిగతా మందులు పనికిరాకుండా పోయాయి షాపులోని ఫర్నిచర్స్ పనికిరాకుండా పోయింది అగ్ని ప్రమాదం వల్ల జరిగిన నష్టం దాదాపు రెండు లక్షల వరకు ఉంటుంది అని అంటున్న షాప్ యజమాని.

# జమ్మికుంటలో రేపు ఉచిత మెగా మహిళా వైద్య శిబిరం




**జమ్మికుంట, నేటిధాత్రి:** మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఈనెల 8న జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఉచిత మెగా మహిళా వైద్య శిబిరం నిర్వహించనున్నారు. ఐఎంఏ హుజూరాబాద్-జమ్మికుంట శాఖ, రెనోవా క్యాన్సర్ ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ శిబిరం కొనసాగుతుంది. ఇందులో క్యాన్సర్ స్క్రీనింగ్, ఈసీజీ, రక్త పరీక్షలతో పాటు గైనకాలజీ, ఆర్థోపెడిక్ నిపుణులు ఉచితంగా వైద్య సలహాలు, పరీక్షలు నిర్వహిస్తారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం



నడికూడ, నేటిధాత్రి: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నేడు నడికూడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మహిళా ఉద్యోగులందరికి నడికూడ ఎంపీడీఓ రామకృష్ణ తహసీల్దార్ రాణి, ఈజీఎస్ ఏపీఓ విద్యావతి, సీనియర్ సహాయకులు సరోజన,పంచాయతీ కార్యదర్శులు భార్గవి,కరుణ, స్వప్న,వెన్నెల,శ్రావ్య,టీఎ లు కుసుమ,స్వప్న,రాధిక, అంగన్వాడీ టీచర్లకు కూడ సన్మానం చేయడం జరిగింది. మహిళలు కూడా అన్ని రంగాలలో ముందు ఉంటున్నారని ప్రతి వారు కూడ కుటుంబంలో వారి మగ పిల్లలకి ఆడపిల్లలను స్త్రీలను గౌరవించే సంస్కారాన్ని నేర్పించాలని మాట్లాడం జరిగింది.ఈ కార్యక్రమంలోఈసీ రజనీకాంత్,అన్ని గ్రామాల కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్స్, ఈజీఎస్ సిబ్బంది,మినిస్టర్ సిబ్బంది కార్యాలయ సిబ్బంది గోవిందు నవీన్ కుమార్ దొంతుల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# SSC విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ పంపిణీ చేసిన



యాదగిరిగుట్ట, నేటిధాత్రి: ఈరోజు యాదగిరిగుట్ట, యాదగిరిపల్లి, దాతరుపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలల నుండి పదవ తరగతి(రాజ) బోర్డ్ ఎగ్జామ్స్ కు హాజరు కాబోతున్న 200 మంది విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి శ్రీమతి శరద్ యామిని గారి సమక్షంలో కోమటిరెడ్డి యువసేన రాష్ట్రనాయకులు దార నవీన్ గారి అధ్వర్యంలో పరీక్ష ప్యాడ్ జమేటరీ బాక్స్, పెన్నులు పంపిణి చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో కాటబత్తిని శ్రీనివాస్, వేముల నర్సింహా, దంగు నీరజ్, భాస్కర్, బబ్బి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.


# వార్డులను పరిశుభ్రంగా ఉంచాలి



పలు వార్డులలో పర్యటించిన మున్సిపల్ చైర్మన్

భూపాలపల్లి, నేటిధాత్రి: ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 17వ 20 వ వార్డులో భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య మున్సిపల్ కమిషనర్ ఉదయ్ వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ దేవన్ కౌన్సిలర్లు రాజు నాయక్ మున్సిపాలిటీలోని పలు వార్డులలో పర్యటించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా వార్డులలో ఈరోజు పర్యటించడం జరిగింది సైడ్ కాలువలను డ్రైనేజీలను శుభ్రం చేయడం వార్డులలో చెత్త చెదారం లేకుండా మున్సిపాలిటీ సిబ్బంది పనిచేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందని వారు అన్నారు

# ఎరువుల షాపుల తనిఖీలు.





జిల్లా వ్యవసాయ అధికారి అజ్మీర శ్రీనివాసరావు
మండల వ్యవసాయ అధికారి బి వెంకన్న

కేసముద్రం, నేటిధాత్రి: కేసముద్రం మండలంలోని పలు ఎరువుల దుకాణాలను మహబూబాబాద్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచారకులు అజ్మీరా శ్రీనివాసరావు కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి వెంకన్న తో కలిసి తనిఖీ చేయడం జరిగింది, వారు మాట్లాడుతూ ప్రతి డీలరు రైతులకు యూరియా విధిగా యూరియా బుకింగ్ యాప్ ద్వారా మాత్రమే సరఫరా చేయాలని వారు తెలిపారు, అదేవిధంగా ప్రతిరోజు స్టాక్ రిజిస్టర్ బ్యాలెన్స్ మరియు పి ఓ ఎస్ బ్యాలెన్స్, గోదాం బాలన్స్ సమానంగా ఉండేటట్లు చూసుకోవాలని ఆదేశించారు. అనంతరం కేసముద్రం మండలంలోని తార్యతండ గ్రామ శివారులో వరి పంట క్షేత్రాలను గ్రామ రైతులతో కలిసి సందర్శించడం జరిగింది, ప్రస్తుతం వరిలో అగ్గి తెగులు, పాము పొడ తెగులు మోగి పురుగు మరియు జింక్ లోపాలను గమనించడం జరిగింది, వారు మాట్లాడుతూ అగ్గి తెగులు నివారణకు ట్రై సైక్లోజోల్ అనే మందు ఒక లీటర్ నీటికి 0.6 గ్రాములు కలిపి పిచికారి చేయాలని అదేవిధంగా పొడ తెగులు నివారణకు ప్రొపికొనోజోల్ అనే మందు ఒక లీటర్ నీటికి1 మిల్లీమీటర్, అదేవిధంగా మొగి పురుగు నివారణకు కాట్రాఫ్ హైడ్రోక్లోరైడ్ అనే పురుగుమందు లీటర్ నీటికి రెండు గ్రాములు కలిపి పిచికారి చేయాలని, సూక్ష్మధాతు అయినా జింకు లోపాన్ని నివారించడానికి చీలేటెడ్ జింకు ఒక గ్రాము లేదా రెండు గ్రాములు ముడి జింకు కలిపి పిచికారి చేసి పైన తెలిపిన తెగుళ్లు మరియు పురుగులను నివారించవచ్చని వారు సూచించారు, అదేవిధంగా ప్రతీ రైతు ఫార్మర్ రిజిస్ట్రీ, యాసంగి పంట నమోదు తప్పకుంట చేయించుకోవాలని వారు సూచించారు . ఈ కార్యక్రమంలో మండల వ్యవసాధికారి బి.వెంకన్న, మరియు రైతులు మూడవత్ బుజ్జి శంకర్, రాజ్ కుమార్, రవీందర్, పాల్గొన్నారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల, నేటిధాత్రి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శనివారం జిల్లాలోని బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని 17, 31, 32, 33 వార్డులలో చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ సంపత్,చైర్ పర్సన్ దావ స్వాతి,వైస్ చైర్ పర్సన్ సత్యనారాయణ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 6 నుండి జూన్ 12వ తేదీ వరకు 99 రోజులపాటు కార్యాచరణ రూపొందించడం జరిగిందని, క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు.గ్రామ,మండల,నియోజకవర్గ,జిల్లా,రాష్ట్ర స్థాయిలలో కార్యాచరణ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించడం,ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న ఫైళ్ల క్లియరెన్స్,ఆరోగ్యం,అరైవ్ అలైవ్,సంక్షేమం,పిల్లలు భద్రత,వ్యవసాయం, విద్య,యువత,మహిళలు,పర్యావరణం తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి

# రూ. 7.50 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజా



మేడ్చల్, నేటిధాత్రి: ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాలు అమలుతో ప్రజలకు సుపరిపాలన అందిచనున్నట్లు అలియాబాద్ మునిసిపల్ చైర్ పర్సన్ కంటం శిరీష కృష్ణారెడ్డి అన్నారు. అలియాబాద్ పురపాలక సంఘం పరిధిలోని 5వ వార్డ్ లాల్ గాడిమలక్ పేట్ లో మున్సిపల్ జనరల్ నిధులు రూ.7.50 లక్షలతో చేపట్టిన నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను వైస్ చైర్ పర్సన్ ఖాన్ రెడ్డి మాలతి మాధవ రెడ్డి తో కలిసి భూమి పూజా చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దశల వారిగా అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే. చంద్ర శేఖర్, వార్డు కౌన్సిల్లర్లు గాదె వెంకటేష్, గుర్కా కుమార్, కైరా గణేశ్, థల్లా స్వప్న, ఏఈఈ శ్రీమతి సనా షాహీన్, గ్రామ వాసులు శ్యామ్, సిద్దులు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కెరీర్ ఎంపికలో విద్యార్థులకు ఉపయోగదాయకం



మాజీ మంత్రి, ఎంఎల్ఏ చామకూర మల్లారెడ్డి
బండి రాఘవరెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ కెరీర్ గైడెన్స్ హ్యాండ్‌బుక్ ఆవిష్కరణ

మేడ్చల్, నేటిధాత్రి: బండి రాఘవరెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ కెరీర్ గైడెన్స్ హ్యాండ్‌బుక్ తో కెరీర్ ఎంపికలో విద్యార్థులకు ఉపయోగదాయకమని మాజీ మంత్రి, ఎంఎల్ఏ చామకూర మల్లారెడ్డి అన్నారు. విద్యార్థుల కోసం బండి రాఘవరెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ తయారుచేసిన కెరీర్ గైడెన్స్ హ్యాండ్‌బుక్‌ను శనివారం ఆయన నివాసంలో కలిసి ఆవిష్కరించి అందజేశారు. అనంతరం బండి రాంరెడ్డి, బండి శ్రీకర్ ఈ హ్యాండ్‌బుక్ ఉద్దేశ్యాన్ని వివరించారు. ఇది 10వ తరగతి విద్యార్థులకు బోర్డు పరీక్షల తర్వాత అందుబాటులో ఉన్న వివిధ విద్యా, కెరీర్ అవకాశాల గురించి మార్గనిర్దేశం చేయడం లక్ష్యం అన్నారు. పుస్తకాన్ని సమీక్షించిన మల్లారెడ్డి విద్యార్థులు సమాచారంతో కూడిన కెరీర్ ఎంపికలను చేసుకోవడంలో మద్దతు ఇవ్వడానికి తీసుకున్న ప్రయత్నాలను ప్రశంసించారు. తన సంస్థల పరిధిలోని పాఠశాలల లైబ్రరీలలో ఈ హ్యాండ్‌బుక్‌ను ఉంచుతానని, తద్వారా ఎక్కువ మంది విద్యార్థులు దానినుండి ప్రయోజనం పొందుతారని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును రూపొందించడంలో సహాయపడే విద్యా కార్యక్రమాలకు ఆయన ప్రోత్సాహం, మద్దతు ఇచ్చినందుకు సొసైటీ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నియోజకవర్గం ఇంచార్జ్ చామకూర మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గౌస్ పాషా, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లో 82 ఫైల్స్ క్లియర్

మేడ్చల్, నేటిధాత్రి: ప్రజలకు సుపరిపాలన అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తుందని అధికారులు అన్నారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శనివారం 2వ సర్కిల్ పరిధిలో ఫైల్స్ క్లియర్ చేయుటలో భాగంగా బర్త్ డ డెత్ సెక్షన్ -ఫైల్స్ 15, రెవిన్యూ సెక్షన్ ఫైల్స్ -12, టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఫైల్స్ -14, మొత్తం- 41 ఫైల్స్ క్లియర్ చేశారు.



# మున్సిపల్ చైర్ పర్సన్ కు శ్రీవారి లడ్డుప్రసాదం అందజేతలి

నర్సంపేట, నేటిధాత్రి: ఇటీవల దర్శనంకోసం తిరుమల తిరుపతి దేవస్థానంకు వెంకటేశ్వరస్వామి దర్శనం కోసం వెళ్లివచ్చిన నర్సంపేట మున్సిపల్ మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం శనివారం మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్ ను కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తిరుమల తిరుపతి శ్రీవారి లడ్డు



ప్రసాదాన్ని అందజేశారు.అనంతరం శాలువాలతో ఘనంగా సన్మానించారు.మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం మాట్లాడుతూ తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్న సందర్భంగా దొంతి మాధవరెడ్డి సహకారంతో నర్సంపేట పట్టణాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోవాలని..ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించాలని ఆకాంక్షించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమారుడు దేవోజు హేమంత్ కుమార్ ఉన్నారు.

# ప్రభుత్వ మహిళ డిగ్రీ కాలేజ్ రోడ్డు దగ్గర చెత్త దుర్గశీదం పందుల స్వైర విహారం



వనపర్తి, నేటిధాత్రి: వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లారీ ధర్మారెడ్డి ఇంటి ప్రక్కన ఖాళీ స్థలంలో చెత్త దుర్గంధం పందులు దుర్గంధ శీ చేస్తున్నాయని దుర్గంధం సీజనల్ వాతావరణం సందర్భంగా ఇండ్ల లోకి దోమలు ఈగలు వస్తున్నాయని కాలనీవాసులు దాచ లక్ష్మీనారాయణ నరసింహ ఒక ప్రకటనలో తెలిపారు ఈ విషయం మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్కు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చిన ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని లక్ష్మీనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే జిల్లా కలెక్టర్ మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకొని పట్టణ ప్రణాళిక లో భాగంగా అక్కడ ఉన్న దుర్గంధం చెత్తను తొలగించాలని ఆయన కోరార లేనిచో సోమవారం నాడు వనపర్తి మున్సిపల్ అధికారులపై ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభికి ఫిర్యాదు చేస్తామని లక్ష్మీనారాయణ విలేకరులకు చెప్పారు

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం



మంచిర్యాల, నేటిధాత్రి: మహిళలకు ప్రత్యేకమైన రోజుగా ప్రతి సంవత్సరం మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటారు. మహిళల సాధన,కృషి, విజయాలను గుర్తించి,లింగ సమానత్వం,హక్కులను గుర్తిస్తారు. మహిళా దినోత్సవాన్ని ఎందుకు జరుపుకుంటారు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఒక ప్రత్యేక థీమ్‌తో జరుపుకుంటారు. 2026కు సంబంధించి మహిళా సాధికారత,సమానత్వం, నాయకత్వంపై దృష్టి సారిస్తూ థీమ్ రెడీ చేశారు.ప్రపంచ వ్యాప్తంగా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి,సమాజంలో సానుకూల మార్పులు తీసుకురావడానికి ఈసారి ప్రత్యేక థీమ్ 'గీవ్ టూ గైన్,అంటే ఒకరికి ఒకరు సహాయం చేస్తే,అందరికీ ప్రయోజనం కలుగుతుందని,సమాజంలో పురోగతి సాధ్యమవుతుందని ఈ థీమ్ సూచిస్తుంది.అంతర్జాతీయ మహిళా దినోత్సవం చరిత్ర అంతర్జాతీయ మహిళా దినోత్సవం మొదట అమెరికాలో 1900లో ప్రారంభమైంది.ఆ కాలంలో మహిళలకు ఎక్కువగా పని గంటలు ఉంటూ జీతం తక్కువగా ఉండేది.ఆ పరిస్థితిని తట్టుకోలేని మహిళలు వారి హక్కుల కోసం తిరుగుబాటు మొదలుపెట్టారు.వారు తగిన వేతనం,పని గంటలు తగ్గించడం, ఓటు హక్కు వంటి అంశాలపై పోరాటాలు చేశారు.1910లో సోషలిస్టు పార్టీ ఆఫ్ అమెరి

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం.

మొగులపల్లి, నేటిధాత్రి: భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా గవర్నమెంట్ యునాని డిస్పెన్సరీ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో క్లీన్లైనెస్ అండ్ శానిటేషన్ డ్రైవ్ (శ్రమదానం





కార్యక్రమం) నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ఆయుష్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ డా. శ్రీకాంత్ బాబు మరియు రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ డా. ప్రమీల దేవి ఆదేశాల మేరకు నిర్వహించబడింది.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీమతి విజయ రవీందర్ మరియు గ్రామ ఉప సర్పంచ్ శ్రీమతి హిమ బిందు కోటేశ్వరరావు మండల రెవెన్యూ అధికారి శ్రీమతి జాలి సునీత రెడ్డి , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్లు డా. నాగరాణి మరియు డా. నవతా ముఖ్య అతిధులు గా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పరిశుభ్రత మరియు పారిశుద్ధ్యం గ్రామ ఆరోగ్యానికి ఎంతో ముఖ్యమని వారు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ఆయుష్ మెడికల్ ఆఫీసర్ డా. రాఘవేంద్రరావు గారి నేతృత్వంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనూ రాజేందర్ ప్రసాద్ , హెల్త్ అసిస్టెంట్ బిక్షపతి , పంచాయతీ సెక్రటరీ నరేష్ గ్రామ పంచాయతీ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో డ్రగ్స్,గంజాయి, మాధకద్రవ్యాలకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం



ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్స్ విడుదల

కరీంనగర్, నేటిధాత్రి: దేశం కోసం ప్రాణాలర్పించిన షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 95వ వర్ధంతి సందర్భంగా అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో వర్ధంతి పురస్కరించుకొని గీతా భవన్ చౌరస్తాలో వాల్ పోస్టర్స్ విడుదల చేశారు. అనంతరం ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి భామండ్లపల్లి యుగంధర్ మాట్లాడుతూ. షహీద్ భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవ్ లు దేశ స్వాతంత్ర్యం కోసం ఉరికొయ్యలను సైతం లెక్కచేయకుండా, భవిష్యత్తు తరాల కోసం బ్రిటీష్ ముష్కరులను ఎదిరించి వీరోచిత పోరాటాలు చేసి వీరమరణం పొందరన్నారు. కానీ, భగత్ సింగ్ కలలుగన్న స్వరాజ్య ఆకాంక్షలకు అనుగుణంగా నేటి విద్యార్థులు, యువత పయనుంచడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. దేశానికే ఆదర్శప్రాయుడైన భగత్ సింగ్ స్ఫూర్తితో నేటి యువత చెడు మార్గాలను, చెడు అలవాట్లను విడనాడాలని వారు పిలుపునిచ్చారు. కుల, మతాలకు అతీతంగా ధనిక, పేద తారతమ్యాలు లేని, అవినీతి రహిత సమసమాజ స్థాపన కలలుకన్నాడని వారు అన్నారు. మతోన్మాద ముక్త భారతం సాధించడానికి భగత్ ఆలోచనలు, ఆయన చూపిన కార్యచరణ, మనకు తరగని స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. మతోన్మాద రాజకీయాలను సమూలంగా ఓడించడమే భగత్ సింగ్ కు నేటితరం అందించగలిగే నిజమైన నివాళని వారు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర చంచాల మురళి, పెనుమల్ల భాస్కర్, అవినాష్, రాజేష్, ఎండి రెహాన్, ఎస్ అరవింద్, కే.సాగర్, ఎస్.మనోజ్, ఎస్.శివరాం, గౌతమ్, అనిల్, సాయి ప్రణీత్, అనిల్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# రైతులు ఆయిల్ ఫామ్ సాగు వైపు దృష్టి సారించండి

▸▸జిల్లాలో ఫ్యాక్టరీ రావడం శుభపరిణామం.... ▸▸సాగు విస్తీర్ణంలో మంగపేట ముందంజ.... ▸▸ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు జిల్లా ఉద్యాన శాఖ అధికారి డి.సంజీవరావు..

▸▸సంవత్సరంలో ఫ్యాక్టరీ పూర్తవుతుందన్న ఏరియా మేనేజర్ హేమంత్ రెడ్డి



**మంగపేట, నేటిధాత్రి:** మంగపేట మండలంలోని రాజుపేట రైతువేదికలో ఉద్యాన వనశాఖ అధికారి కొప్పిరి లావణ్య అధ్యక్షతన ఆయిలపామ్ పై రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులు గా జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సంజీవరావు, కె ఎస్ బయో సైన్సెస్ కంపెనీ ఏరియా మేనేజర్ హేమంత్ రెడ్డి హాజరయ్యారు. సంజీవరావు మాట్లాడుతూ తరతరాలుగా రైతులు సాంప్రదాయ వ్యవసాయం చేస్తూ నష్టాలను చవిచూస్తున్నారని ఉద్యానవన ఐన ఆయిల్ ఫామ్ పై రైతులు దృష్టి సారిస్తే మంచి లాభాలు వస్తాయన్నారు. ఇతర పంటలకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ ఫామ్ సాగుచేయుతున్నారు. జిల్లాలో పామాయిల్ ఫ్యాక్టరీ రావడం శుభ పరిణామమని సాగు విస్తీర్ణంలో మంగపేట ముందంజలో ఉందని ప్రకటించారు. సాగు లో పాటించవలసిన మెలకువలు, ప్రభుత్వం అందిస్తున్న అనేక రాయితీల గూర్చి వివరించారు. కేఎస్ బయోసైన్సెస్ కంపెనీ ఏరియా మేనేజర్ హేమంత్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంత రైతులు చైతన్యవంతులని ప్రభుత్వ చూచనలు పాటిస్తూ మున్ముందు సహచర రైతులను సైతం ఆయిల్ పామ్ పంట సాగుచేసేలా కృషి చేయాలన్నారు. ఫ్యాక్టరీ నిర్మాణపనులను జరుగుతున్నాయని సంవత్సరం లోపు ప్రారంభించే అవకాశం ఉందన్నారు. ఏటూరునాగారం డివిజన్ ఉద్యానశాఖ అధికారి కొప్పిరి లావణ్య మాట్లాడుతూ పంట సాగు విధానం మరియు మొదటి దశ లో అంతరపంటల సాగు పంట కోత దశ తదితర విషయాల గురించి పూర్తి గా రైతులకు వివరించారు ఈ కార్యక్రమం లో స్థానిక ఏ ఈ ఓ చౌనిక, కంపెనీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ సాంబశివరావు, సురేష్ రాజుపేట, బ్రాహ్మణపల్లి, సంగంపల్లి, నర్సింహాసాగర్, వాడగూడెం, బోర్ నర్సాపురం, మల్లూరు గ్రామాల రైతులు పాల్గొన్నారు

# వెంచర్ పై చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ కు ఫిర్యాదు.

నక్క బాటను కాపాడండి.



**బాలానగర్, నేటిధాత్రి:** బాలానగర్ మండలంలోని మోతి ఘనపూర్ గ్రామ పరిధిలో పలుగుగుట్టకు వెళ్లే నక్క బాటను సీవీస్ వెంచర్ యాజమాన్యం ఆక్రమించి ప్లాట్లుగా మార్చి విక్రయించిందని గ్రామస్తులు ఆరోపించారు. ఈ మేరకు శనివారం అదనపు కలెక్టర్ హరిప్రియకు వినతిపత్రం అందజేశారు. గ్రామ పరిధిలో ఉన్న నక్క బాటకు బదులుగా మరో రోడ్డును నిర్మిస్తామని సీవీస్ వెంచర్ యాజమాన్యం చెప్పినప్పటికీ ఇప్పటివరకు నిర్మించలేదని గ్రామస్తులు తెలిపారు. అలాగే ఆ రోడ్డును ఇప్పటివరకు గ్రామపంచాయతీ పేరిట తిరిగి రిజిస్ట్రేషన్ కూడా చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో తమ పరిధిలో ఉన్న బాటను కూడా ప్లాట్లుగా మార్చి అమ్ముకునే అవకాశముందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. అందువల్ల మోతి ఘనపూర్ గ్రామ నక్క బాటను ఆక్రమించి ప్లాట్లు చేసిన నేపథ్యంలో ప్రస్తుతం బాటగా వదిలిన రోడ్డును నక్క బాట స్థానంలో గ్రామపంచాయతీ పేరిట తిరిగి రిజిస్ట్రేషన్ చేసి తమకు న్యాయం చేయాలని వినతిపత్రంలో కోరారు. గ్రామ సర్పంచ్ రాజు, ఉప సర్పంచ్ ప్రవీణ్ యాదవ్, వార్డు సభ్యులు యాదయ్య, పాలు, శ్రీను, మాజీ వార్డు సభ్యులు పురుషోత్తం రెడ్డి, శివ యాదవ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# చెత్త చెదారం ఎత్తి పడేసిన ప్రజా ప్రతినిధులు

పోతారం, నారాయణపూర్, అనంతరం వార్డుల్లో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక





**మేడ్చల్, నేటిధాత్రి:** పరిశుభ్రత మునిసిపల్ ఏర్పాటు లక్ష్యంగా పాలకవర్గం పనిచేస్తుందని మూడుచింతలపల్లి మున్సిపాలిటీ చైర్మన్ జాజు రవి అన్నారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా శనివారం 2వ రోజు పురపాలక సంఘం పరిధిలోని పోతారం, నారాయణపూర్, అనంతరం వార్డ్ కార్యాలయాల్లో రోడ్లను శుభ్రంగా ఊడ్చి, పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ పవన్ కుమార్, కౌన్సిలర్లు వంగ ప్రియాంకరెడ్డి, ముద్దం పాపిరెడ్డి, ర్యాకల నీరజ్ గౌడ్, నవీన్ నాయక్, చిన్న లచ్చ సరిత శ్రీనివాస్, పెద్దిరెడ్డి శ్రీలత, రాజగిల్ల లత, వార్డ్ కార్యాలయాల పెద్దలు, యువకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ లో ఘనంగా వీడ్కోలు వేడుకలు



**రామడుగు, నేటిధాత్రి:** కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామంలోని అల్ఫోర్స్ పాఠశాలలో వీడ్కోలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈపదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు వేడుకల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలలో మంచి ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు పాఠశాలకు పేరు తేవడంతో పాటు, భవిష్యత్తులో మంచి స్థాయిలో ఉండాలని కోరుకున్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం.

▸▸రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.... ▸▸సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా మహిళా సంఘాలకు ఆదాయం వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం.... ▸▸రానున్న రోజులలో మహిళలకు నచ్చిన చీరలను పంపిణీ చేస్తాం.... ▸▸ప్రతి మహిళా మహిళా సంఘాలలో చేరాలి.... ▸▸మహిళా సంఘాలకు శాశ్వత భవనాలు.



**ములుగు, నేటిధాత్రి:** మహిళలను అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని, ప్రతి మహిళ మహిళా సంఘాలలో చేరి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను పొంది ఆర్థికంగా ఎదగాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం ములుగు మండలం దేవగిరిపట్నం, కన్నాయిగూడెం, ఇంచర్ల గ్రామాలలో ఉపాధి హామీ పథకం 10 లక్షల రూపాయల నిధులతో మహిళ సమాఖ్య భవనాల నిర్మాణ పనులకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క శంకుస్థాపన చేశారు. అనంతరం దేవగిరిపట్నం ఇందిరమ్మ పథకం ద్వారా చింతలపూడి వినోద అనే లబ్ధిదారుల ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమానికి మంత్రి అనసూయ సీతక్క ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ములుగు జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్ లో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల సమావేశానికి మహబూబాబాద్ ఎంపి బలరాం నాయక్ తో కలిసి మంత్రి సీతక్క హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళలకు రెండున్నర సంవత్సరాల పాలనలో 36 వేల కోట్ల రూపాయల రుణాలను అందజేయడం జరిగిందని, 11 వందల 21 కోట్ల రూపాయల వడ్డీ మాఫీ చేయడం జరిగిందని వివరించారు. మహిళలు వారి హక్కులను సాధించడం కోసం కమ్యూనిస్టు యోధురాలు లారా జెకిథీన్ చేసిన పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని మహిళలు ఎదగడానికి ఎనలేని కృషి చేస్తున్నామని, మహిళలు ఆర్థికంగా ఎదగడానికి పలు రకాల వ్యాపారాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. గతంలో కష్టానికి దగ్గ ఫలితం రాకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులకు గురయ్యారని, నేడు ఆ పరిస్థితి లేదని అన్నారు. మహిళా సంఘాల్లో ఉన్న మహిళలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన పక్షంలో లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని ముందే అందజేయుడం జరుగుతుందని దీంతో వారు త్వరితగతిన ఇండ్లు నిర్మించుకోవడానికి అవకాశం కలుగుతుందని తెలిపారు. సంఘ సభ్యురాలై ఉండి ప్రమాదవశాత్తు మరణించిన పక్షంలో పది లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందజేస్తున్నదని, ఇప్పటికైనా ప్రతి మహిళ సంఘాలలో చేరాలని సూచించారు. ప్రజా ప్రభుత్వం మహిళ సాధికారతకు ప్రాధాన్యత ఇస్తూ మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా రుణాలు మంజూరు చేస్తూ వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. మహిళా సంఘాలు సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలంటే గతంలో అనేక సమస్యలు ఎదుర్కొనే వారని వారి కష్టాలను ఇబ్బందులను గుర్తించిన రాష్ట్ర ముఖ్యమంత్రి మహిళా సంఘాలకు శాశ్వత భవనాలను మంజూరు చేయాలని సంకల్పించుకున్నారని దీనిలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 6వేల భవనాల నిర్మాణానికి ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందని ఒక్కో భవనానికి ఉపాధి హామీ పథకం 10 లక్షల రూపాయల నిధులతో నిర్మాణ పనులు మొదలు పెడుతున్నామని స్పష్టం చేశారు. మహిళలు అభివృద్ధి చెందుతూనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ప్రత్యేకంగా మహిళల కోసం మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని, సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా ఆదాయం పొందే విధంగా ప్రణాళికలు కూడా సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. బ్యాంకు రుణం తీసుకున్న మహిళా సంఘ సభ్యురాలు చనిపోతే, రూ. 2 లక్షల వరకు రుణ మాఫీ చేయడంతో పాటు, ప్రమాదవశాత్తు చనిపోయిన మహిళా సంఘం సభ్యులకు రూ. 10 లక్షల ఇన్సూరెన్స్ సదుపాయం కల్పిస్తున్నామని అన్నారు. పాఠశాలల నిర్వహణ బాధ్యతలను కూడా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మహిళలకే అప్పగించామని, మహిళల ఆర్థిక స్వావలంబన కోసం, రవాణా సౌకర్యాల కోసం మండల సమాఖ్యలకు బస్సులు కూడా మంజూరు చేస్తున్నామని, గ్రామాల్లో సోలార్ విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నామని, దీని ద్వారా మహిళలు సొంతంగా విద్యుత్ ఉత్పత్తి చేసి గ్రామాల్లో వాడుకోవడమే కాకుండా, మిగిలిన విద్యుత్ ప్రభుత్వానికే అమ్ముకునే అవకాశం ఉంటుందని, గ్రామాల్లో సరైన పంట నిల్వ చేసుకునే గోదాములు లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో సుమారు 30 లక్షల రూపాయల వ్యయంతో గోదాములను కూడా ఏర్పాటు చేస్తున్నామని వాటి నిర్వహణను సైతం మహిళా సంఘాలకే అప్పగిస్తున్నామని స్పష్టం చేశారు. మహిళా సంఘాలకు శాశ్వత భవనాలు నిర్మిస్తున్నామని సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా మహిళా సంఘాలకు ఆదాయం వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, మహిళలందరూ ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాలను ఉపయోగించుకుని అభివృద్ధి చెందాలని ఆకాక్షించారు. ఈ సందర్భంగా ములుగు జిల్లాలోని మహిళా స్వయం సహాయక 585 సంఘాల సభ్యులకు బ్యాంకు లింకేజి ద్వారా 52 కోట్ల 50 లక్షల రూపాయల రుణాలు చెక్కును మంత్రి అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆత్మ కమిటీ చైర్మన్ కొండ రవీందర్ రెడ్డి, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, పి ఆర్ ఈ ఈ అజయ్ కుమార్, డి ఈ లింగారెడ్డి, యం పి డి ఓ, యం పి ఓ, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని గారిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**తొర్రూర్, నేటిధాత్రి:** హైదరాబాద్‌లో రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారిని పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు..పాలకుర్తి నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధి, గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి వంటి కార్యక్రమాలకు ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారిని కోరారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తే ప్రజలకు మరింత ప్రయోజనం కలుగుతుందని వారు వివరించారు..ఎమ్మెల్యే గారి వినతిని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు ఆత్మీయంగా ఆలకించి, పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం సహకరిస్తుందని హామీ ఇచ్చినట్లు తెలిసింది. నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచిస్తామని మంత్రి గారు తెలిపారు..పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు ప్రభుత్వ దృష్టికి సమస్యలను తీసుకువెళ్లి పరిష్కారం దిశగా కృషి చేస్తున్నారని నాయకులు పేర్కొన్నారు..

# కుంకుమేశ్వరస్వామిని దర్శించుకున్న న్యాయమూర్తులు

▸▸అనంతరం సబ్ జైల్ సందర్శన.. ▸▸స్థానిక కోర్టులో ఘనంగా మహిళా దినోత్సవం



**పరకాల, నేటిధాత్రి:** సబ్ జైలు సందర్శనలో భాగంగా శనివారం రోజున ప్రసిద్ధి చెందిన కుంకుమేశ్వర ఆలయాన్ని సందర్శించి స్వాముల వారిని హన్మకొండ జిల్లా బిడ్జి బి.అపర్ణాదేవి,సీనియర్ సివిల్ జడ్జి జి.రామలింగం పరకాల జూనియర్ సివిల్ జడ్జి జి.సాయి శరత్,బి.శ్రీవల్లి శైలజ లు దర్శించుకున్నారు. న్యాయమూర్తులకు వేద పండితులు అర్చకులు ధర్మకర్తలు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అర్చకులు వేదమంత్రాలతో స్వామివారి పూజ చేయించి వారిని ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం సబ్ జైలుని సందర్శించి అక్కడ ఖైదీలతో వారి యొక్క స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఖైదీలకు న్యాయ చట్టాలు లీగల్ సర్వీసెస్ అథారిటీస్ యాక్ట్, ఫ్రీ లీగలేడు, ఫోక్సో ఆక్ట్, డ్రగ్స్, దొంగతనం లాంటి వాటిపై అవగాహన కల్పించారు. ఖైదీల యొక్క కేసుల గురించి అడిగి తెలుసుకొని అడ్వకేట్ పెట్టుకునే స్తోమత లేని వారికి న్యాయ సేవా సంస్థ వారు అర్హతను బట్టి అడ్వకేట్ ని నియమిస్తారని తెలిపారు.

▸▸**ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం....** శనివారం రోజున పరకాల కోర్టులో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా జడ్జి మరియు చైర్మన్ అపర్ణాదేవి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక స్త్రీ చదువుకుంటే ఒక కుటుంబం బాగుపడుతుందని ఒక కుటుంబం బాగుంటే సమాజం మారుతుందని సమాజం మారితే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. గృహిణి నుండి అంతరిక్ష శాస్త్రవేత్త వరకు, ప్రతి రంగంలోనూ స్త్రీ తన సామర్థ్యాన్ని నిరూపించుకుంటోందని అన్నారు. స్త్రీలు శారీరకంగా మానసికంగా అత్యంత బలవంతులు వారి సహన శక్తి పట్టుదల కుటుంబం కోసం వారు చేసే త్యాగాలు అపారమైనవని కొనియాడారు. ప్రతి స్త్రీ ఆత్మవిశ్వాసంతో ముందు కొనసాగాలని కోరారు. అనంతరం పరకాల బారసోసియేషన్ సహకారంతో ఇతర న్యాయమూర్తులు మహిళా న్యాయవాదులకు మరియు మహిళా కోర్టు సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి జి.రామలింగం, పరకాల జూనియర్ సివిల్ బిడ్జి జి.సాయి శరత్,బి.శ్రీవల్లి శైలజ, పెండ్యాల భద్రయ్య బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్, మెరుగు శ్రీనివాస్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్, అడ్వకేట్స్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# వనపర్తి లో క్రాంతి ట్రాన్స్పోర్ట్ ఏజెంట్ సుధాకర్ అనారోగ్యంతో మృతి

టిఆర్ఎస్ నేతల దిగ్భ్రాంతి



**వనపర్తి, నేటిధాత్రి:** వనపర్తి జిల్లా కేంద్రంలో 15వ వార్డులో ఆర్య వైశ్యుడు క్రాంతి ట్రాన్స్పోర్ట్ ఏజెంట్ నూకల సుధాకర్ శెట్టి శనివారం ఉదయం మృతి చెందారు ఈ విషయం తెలుసుకున్న పట్టణ టి ఆర్ ఎస్ అధ్యక్షులు మాజీ మున్సిపల్ చైర్మన్ పలస రమేష్ గౌడ్ మాజీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కౌన్సిలర్లు బండారు కృష్ణ లక్ష్మీనారాయణ టిఆర్ఎస్ నేతలు ఆర్ఎంపీ డాక్టర్ దానల్ ముంత మన్యం ఆర్య వైశ్యులు దాచ లక్ష్మీ నారాయణ దాచ శివ వర్తక సంఘం అధ్యక్షులు పాలాది సుమన్ కొండ కిషోర్ పాపిశెట్టి శ్రీనివాసులు దాచ చిట్యాల నరసింహ నుకల రాము దార రమేష్ ఈపూరి వెంకటేష్ లింగం హరినాథ్ నూకల రమేష్ కొండ విశ్వనాథం పట్టణ ఆర్యవైశ్య నేతలు మృతుడు సుధాకర్ కుమారుడు నూకల విజయ్ వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు

# వన ప్రవేశం తో ముగిసిన నాగులమ్మ మహా జాతర



▸▸ఐదు రోజులుగా సాగిన మహా జాతర.... ▸▸భారీ గా పాల్గొన్న ఆదివాసీలు,భక్తులు... ▸▸ఆదివాసీ సాంప్రదాయ బద్ధం గా ఐదు రోజులు ప్రత్యేక పూజలు

**మంగపేట, నేటిధాత్రి:** మంగపేట మండలం వాగొడ్డుగూడెం గ్రామపంచాయతీ పరిధి లో గల లక్ష్మీనర్సాపూర్ గ్రామం లో ఐదు రోజుల పాటు నాగులమ్మ మహా జాతర అంగరంగ వైభవంగా ఆదివాసీ సాంప్రదాయ బద్ధంగా జరిగింది. ఐదు రోజుల పాటు జరిగిన జాతర లో ములుగు జిల్లా తో పాటు ఇతర జిల్లాలనుండి ఛత్తీస్ ఘడ్,మహారాష్ట్ర నుండి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై నాగులమ్మ అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. జాతర లో చివరి రోజున మణి రూపం లో ఉన్న నాగులమ్మ అమ్మవారికి ,సడాలమ్మ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసిన పూజారులు గండో్రై గుట్టకు నాగులమ్మ ను,ఎర్రట్టల గుట్ట కు సడాలమ్మ ను డోలు వాయిద్యాల నడుమ సాగనంపారు. ఈ సందర్భంగా భక్తులు చల్లగా కాపాడమని నాగులమ్మ కు వేడుకున్నారు. అమ్మవార్ల వనప్రవేశం తో జాతర ముగిసింది . ఈ కార్యక్రమం లో ఆలయ ధర్మకర్త,మెనిజింగ్ ట్రస్టీ ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామి ,పూజ కార్యక్రమాలను పర్యవేక్షించగా నాగులమ్మ ఆలయ ప్రధాన పూజారి బాడిశ నాగరమేష్ ఆధ్వర్యం లో పూజలు నిర్వహించగా పూజారులు సోడి సత్యం,కుర్సం పుల్లయ్య, కట్టం సమ్మక్క,చౌళం భవాని,మడకం సుప్రజ,పోలిశెట్టి స్వరూప,వడ్డెలు కోర్స శ్రీకాంత్



,మూయబోయిన శివ,తుర్స చిన్నబ్బాయి,కారం రాజేష్ పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి కులపెద్దలు కుర్సం విష్ణుమూర్తి,మడకం రాజేశ్వర్ రావు,చౌళం వెంకటేశ్వర్లు ,కొమరం మాధవ రావు,కొమరం పాపారావు,ఇరప రామకృష్ణ,ఇందారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు. జాతర కు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరున ధన్య వాదములు-ఆలయ మేనేజింగ్ ట్రస్ట్/ఆలయ ధర్మకర్త-బాడిశ రామకృష్ణ స్వామీజీ ఐదు రోజుల గా సాగిన నాగులమ్మ మహా జాతర కు సహకరించిన ప్రింట్ మీడియా మిత్రులకు,ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు,విద్యుత్ శాఖ అధికారులకు,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్త్ నిర్వహించిన ఏటూర్ నాగారం సీఐ అనుముల శ్రీనివాస్,మంగపేట టివిఆర్ సూరి గారికి ,రాజకీయ నాయకులకు,అధికారులకు,ఆదివాసి కులపెద్దలకు,జాతర లో మెడికల్ క్యాంపు నిర్వహించిన బ్రాహ్మణపల్లి పి హెచ్ సి సిబ్బంది కి ,తదితరులకు నాగులమ్మ ఆలయ ధర్మకర్త ,ఆలయ ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామీజీ మరియు పూజారులు వడ్డెలు పేరు పేరున ధన్యావాదాలు తెలిపారు .



# నేటిధాత్రి 9 NETI DHATHRI

## తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు

# ఆహ్వానం




పత్రికా రంగంలో "23 వసంతాల" అనుభవం
కలిగిన "నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్‌ని
"పాఠక దేవుళ్ళ కోసం " " శక్తి బ్రాడ్ కాస్టింగ్స్ " ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటక సంతోషిస్తున్నాము.

## "నేటిధాత్రి" పత్రికను ఆదరించిన విధంగానే "నేటిధాత్రి 9" " యూట్యూబ్ ఛానల్ " కూడా ఆదరిస్తారని కోరుకుంటూ....



మీ
**కట్టా శివ సుబ్రహ్మణ్యం**
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

మీ
**కట్టా రాఘవేందర్ రావ్**
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999

## సంప్రదించవలసిన చిరునామా..

**Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03**
**Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034**




మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444




"నేటిధాత్రి" 21వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "20 మైలు రాళ్లు" దాటుకొని ముందుకు సాగుతూ, తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని , తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ "21వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ , సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999

# ఈ ఆహారంతో అల్జీమర్స్ రిస్క్‌కు చెక్..!

వయసు పెరిగే కొద్దీ జ్ఞాపక శక్తి తగ్గడం, అల్జీమర్స్ సహా పలు వ్యాధుల ముప్పు పెరగడం ఆందోళన రేకెత్తిస్తుంటుంది. అయితే ఆరోగ్యకర జీవనశైలి, సమతులాహారంతో అల్జీమర్స్ సహా పలు వ్యాధుల ముప్పును నివారించవచ్చు.

ఆరోగ్యకర ఆహారం మెదడు ఆరోగ్యాన్నీ పదిలంగా ఉంచుతుంది. కచ్చితంగా ఈ ఆహారంతో వ్యాధులను నియంత్రించవచ్చనే హామీ లేకుననా నిర్ధిష్ట ఆహార పదార్ధాలతో అల్జీమర్స్ ముప్పును తగ్గించవచ్చని నిపుణులు పేర్కొంటున్నారు.

ఇక అల్జీమర్స్‌తో పాటు శారీరక ఆరోగ్యానికి ఈ ఆహార పదార్ధాలను దైనందిన జీవితంలో భాగంగా చేసుకుంటే వయసు మీద పడే సమస్యను జాప్యం చేయడంతో పాటు దీర్ఘాయువు సొంతమవుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇక అల్జీమర్స్ ముప్పునకు చెక్ పెట్టాలంటే ఈ ఆహార పదార్ధాలను తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు..



**ఫ్యాటీ ఫిష్ ,...బెర్రీస్‌జి..ఆకుకూరలు, కూరగాయలు...తృణధాన్యాలు, జీడిపప్పు, బాదం, వాల్‌నట్ పసుపు...బీన్స్, చిక్కుడు ...ఆలివ్ ఆయిల్...డార్క్ చాక్లెట్**

# వర్కవుట్స్‌కు ముందు ఈ ఆహార పదార్ధాలు బెస్ట్..!

వ్యాయామానికి ముందు మీరు ఏం తీసుకున్నారనేది మీ వర్కవుట్ సామర్ధ్యం సహా పలు అంశాలపై ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. ఖాళీ కడుపుతో వర్కవుట్స్ చేయరాదని, ఫిట్‌నెస్ లక్ష్యాలను అందుకోవాలంటే వర్కవుట్స్ ముందు ఆరోగ్యకర ఆహారం తీసుకోవాలి. మంచి పోషకాహారం శరీరానికి ఉత్తేజం ఇవ్వడంతో పాటు వ్యాయామ సామర్ధ్యాన్ని కూడా పెంచుతుంది.

కండరాలు దెబ్బతినే ముప్పును కూడా ఇది నివారిస్తుంది. ప్రీ వర్కవుట్ స్నాక్స్‌లో ప్రొటీన్, కార్బోహైడ్రేట్లు, కొవ్వుల మధ్య సమతూకం పాటించాలి. వీటి మధ్య సరైన బ్యాలెన్స్ పాటిస్తే శరీరానికి శక్తి సమకూరడంతో పాటు కండరాలు వృద్ధి చెందుతాయి.

ప్రీ వర్కవుట్ స్నాక్స్ కోసం పీనట్ బటర్‌తో యాపిల్, దానిమ్మ ఇతర సీడ్స్‌తో కూడిన పెరుగు, సబ్జా గింజలతో కొబ్బరి నీళ్లు, బాయిల్డ్ ఎగ్స్, బ్లాక్ కాఫీ వంటివి తీసుకోవచ్చు. ఇక వ్యాయామానికి ముందు



షుగర్, షుగర్ అధికంగా ఉన్న ఫుడ్స్, నూనె పదార్ధాలు, ప్రొటీన్ షేక్స్ (వీటిని వర్కవట్స్ అనంతరం తీసుకోవచ్చు), డైరీ డ్రింక్స్, కార్బోహైడ్రేట్లు అధికంగా ఉన్న ఆహార పదార్ధాలకు దూరంగా ఉండాలి.

# అరటి..ఆరోగ్య ప్రయోజనాలు అందించడంలో మేటి..!

బరువు పెరగాలనుకునేవారికి, ఆకలి తీర్చుకునేందుకు ఏ సమయంలోనైనా, ఎక్కడైనా సులభంగా తీసుకోదగిన అరటి పండు ఆరోగ్య ప్రయోజనాలనూ అందిస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అరటి పండు ఆరోగ్యకరమే కాకుండా పోషకాల గనిగా శరీరానికి తక్షణ శక్తిని సమకూరుస్తుంది. ఇందులో శరీరానికి అవసరమైన విటమిన్లు, మినరల్స్ సహా రోగనిరోధక శక్తిని మెరుగుపరిచే విటమిన్ సీ, మెదడు పనితీరుకు అవసరమైన విటమిన్ బీ6 లభిస్తుంది. బీపీని నియంత్రించి, గుండె ఆరోగ్యానికి మేలు చేసే పొటాషియం ఉంటుంది. ఇక జీర్ణ సమస్యలతో ఇబ్బందులు పడే వారికి అరటి పండు దివ్యౌషధమని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అరటిలో ఉండే ఫైబర్ జీర్ణక్రియ సాఫీగా సాగేలా చూడటంతో పాటు కడుపుబ్బరం, వికారాలను తగ్గిస్తుంది. అరటిలో ఉండే గ్లూకోజ్, ఫ్రక్టోజ్, సుక్రోజ్ వంటి సహజసిద్ధమైన చక్కెరలు తక్షణ శక్తిని సమకూర్చడంతో పాటు వర్కవుట్స్‌కు ముందు, పర్ఫెక్ట్ స్నాక్‌గానూ ఈ వండర్ ఫ్రూట్ పనికొస్తుంది.



# వ్యాయామంతో తగ్గనున్న స్ట్రోక్ ముప్పు

మెదడుకు అకస్మాత్తుగా రక్త సరఫరాలో అడ్డంకులు ఏర్పడినప్పుడు స్ట్రోక్ ముప్పు తలెత్తుతుంది. రక్తసరఫరాలో బ్లాకేజ్ (ఇస్కిమిక్ స్ట్రోక్), బ్లీడింగ్ (హమరేజిక్ స్ట్రోక్) వంటి సమస్యలతో స్ట్రోక్ ముంచుకొస్తుంది. ఈ సందర్భాల్లో మెదడుకు ఆక్సిజన్, పోషకాల సరఫరా నిలిచిపోవడంతో మెదడు దెబ్బతినడం, మెదడు కణాలు దెబ్బతినడం జరుగుతుంది. స్ట్రోక్స్ ప్రాణాంతకమే కాకుండా దాని ప్రభావం మెదడు, శరీర అవయవాలపై తీవ్రంగా ఉంటుంది. ఇది స్ట్రోక్ ఎక్కడ తలెత్తింది, బ్రైన్ డ్యామేజ్ ఏ మేరకు జరిగిందనే దానిపై అది చూపే ప్రభావ తీవ్రత ఆధారపడి ఉంటుంది.

అయితే నిత్యం వ్యాయామం చేసేవారిలో అనేక ఆరోగ్య ప్రయోజనాలతో పాటు స్ట్రోక్ ముప్పును కూడా నివారించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ప్రతిరోజూ వ్యాయామం చేయడం ద్వారా మెదడు సహా శరీర భాగాలన్నింటికీ రక్తసరఫరా మెరుగుపడుతుంది. నిత్య వ్యాయామంతో స్ట్రోక్ ముప్పును తగ్గించే కారకాలను పరిశీలిస్తే..



**వ్యాయామంతో గుండె ఆరోగ్యం మెరుగు**
**బరువు నియంత్రణ**
**బీపీ నియంత్రణ**
**అదుపులో మధుమేహం**
**కొలెస్ట్రాల్ బ్యాలెన్స్**
**రక్త సరఫరా మెరుగుదల**
**వాపు ప్రక్రియకు చెక్**
**ఒత్తిడి మటుమాయం**
**నూతన కణాలతో రక్తసరఫరా మెరుగుదల**

# తినరో భాగ్యము.. తర్బూజ!

ఈ వేసవిలో కూడా ఎండలు మండుతాయని వాతావరణ శాఖ అంచనాలు వేస్తున్నది. ఇంకేముంది.. వ్యాపారులు పందిళ్లు వేసుకుని మరీ షర్బత్‌లు, పండ్లరసాల అమ్మకాలు మొదలుపెడతారు. ఎన్నున్నా చల్లదనానికి తర్బూజకు సాటివచ్చే పండు లేదు అంటారు పోషకాహార నిపుణులు. మనం 'ఆహా' అంటూ ఆరగిస్తున్న ఎర్రెర్రటి, తియ్యతియ్యటి తర్బూజ శతాబ్దాలుగా ఎన్నో మార్పులకు లోనైంది.


అధ్యయనాల ప్రకారం తర్బూజ మూలాలు ఆఫ్రికా ఖండంలో ఉన్నాయి. అక్కడినుంచి మధ్యధరా దేశాలకు, ఇతర ఐరోపా ఖండ దేశాలకు చేరుకుంది. దక్షిణ ఆఫ్రికా దేశాల్లో పెరిగే సిట్రన్ మెలన్‌లను ఇప్పటి తర్బూజకు పూర్వీకులుగా భావిస్తున్నారు. పశ్చిమ ఆఫ్రికాలో దొరికే ఎగుసి మెలన్ మరో ప్రసిద్ధి తర్బూజ రకం. అయితే అక్కడి ప్రజలు పండు కోసం కాకుండా, విత్తనాల నిమిత్తం సాగుచేయడం ఆసక్తికరం. కాకపోతే తర్బూజ వన్య రకాలు కొంచెం చేదుగా ఉంటాయి. మళ్లీ తినబుద్ధికాదు. ఇంకొన్నేమో చప్పచప్పగా ఉంటాయి. అయినా సరే, ఆఫ్రికా ప్రజలు వీటి సాగును వదిలిపెట్టలేదు. నీళ్లు దొరకని సమయంలో భద్రంగా దాచుకున్న తర్బూజ రసాన్ని తాగి దాహార్తి తీర్చుకునేవారు. తర్వాత కాలంలో ఎంపికచేసిన కాయల విత్తనాలను సేకరించి.. ఇప్పుడు మనం తింటున్న తియ్యటి పండ్లుగా రూపాంతరం చెందించారు.

## వేల ఏండ్ల చరిత్ర..

ఈజిప్టు ప్రజలు తర్బూజను నాలుగువేల ఏండ్లకిందనే సాగు చేసినట్టు అక్కడి ప్రాచీన సమాధుల మీదున్న చిత్రాల్ని బట్టి తెలుస్తున్నాయి. అంతేకాదు సమాధుల్లో కూడా తర్బూజ ఆనవాళ్లు కనిపించాయి. మరణానంతర జీవిత ప్రయాణంలో తమ పూర్వీకులు దాహం తీర్చుకోడానికి పనికొస్తాయని అప్పటి ప్రజలు నమ్మేవాళ్లు. గ్రీకులు తర్బూజను 'పెపాన్' అని పిలుస్తారు. చిన్నపిల్లలకు గుండెపోటు వస్తే తర్బూజ తొక్కలను తల మీద ఉంచి చికిత్స చేసేవాళ్లు. గ్రీకులు తర్బూజను శరీరానికి చల్లదనాన్ని ఇచ్చే ఆహారంగా పరిగణించేవాళ్లు. ఈ విషయాన్ని ఇటలీకి చెందిన ప్లీని ది ఎల్డర్ తన 'హిస్టోరియా నేచురాలిస్' అనే పుస్తకంలో ప్రస్తావించాడు. తర్బూజ తెచ్చిన తగువు.. చల్లదనాన్ని ఇచ్చే తర్బూజ కేంద్రంగా రాజకీయాలు నడిచాయంటే మనం నమ్మలేం. 1856లో జరిగిన 'తర్బూజ దొమ్మీ' (వాటర్‌మెలన్ రాయట్) దీనికి మంచి ఉదాహరణగా నిలుస్తుంది. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలోని కాలిఫోర్నియా నుంచి బయల్దేరిన ఓ రైలు ఆ ఏడాది ఏప్రిల్ 15న మధ్య అమెరికా దేశం పనామా రాజధానికి చేరుకుంది. ఇక్కడ దిగిన ప్రయాణికుల్లో ఒకరు దగ్గర్లో ఉన్న పండ్ల దుకాణానికి వెళ్లారు. ఓ తర్బూజ ముక్క తీసుకున్నారు. కానీ, డబ్బులు చెల్లించడానికి ససేమిరా అన్నారు. వ్యాపారి డబ్బులు అడగటంతో.. ఆ అమెరికా ప్రయాణికుడు తుపాకీ తీశాడు. వ్యాపారి ఆవేశంగా తన దగ్గరున్న కత్తితో దాడికి వెళ్లాడు. ఈ సంఘటన చివరికి స్థానికులు, అమెరికన్ ప్రయాణికుల గొడవగా మారిపోయింది. ఈ ఘర్షణలో కొందరు మరణించారు, ఇంకొంతమంది గాయాలపాలయ్యారు.

## పాలస్తీనా పతాకంపైనా

%పాలస్తీనా ప్రజలకు తర్బూజ ఓ స్ఫూర్తినిచ్చే శక్తిమంతమైన చిహ్నం.



ఇజ్రాయెల్– హమాస్ యుద్ధాల్లో తర్బూజ ఓ రాజకీయ సాధనంగా మారింది. పశ్చిమ ఆసియా దేశం ఇజ్రాయెల్ 1967లో పాలస్తీనాకు చెందిన వెస్ట్‌బ్యాంక్, గాజా ప్రాంతాలను అదుపులోకి తెచ్చుకుంది. ఆ ప్రాంతాల్లో ప్రజలు పాలస్తీనా జెండా ఎగరేయకుండా నిషేధం విధించింది. దీంతో పాలస్తీనా ప్రజలు తమ జెండా రంగులైన ఎరుపు, నలుపు, తెలుపు, ఆకు పచ్చకు దగ్గరగా ఉండే తర్బూజ చిత్రాన్ని జెండాగా ఉపయోగించారు. ఇప్పుడు హమాస్–ఇజ్రాయెల్ దాడుల సందర్భంగా సోషల్ మీడియాలో 'తర్బూజ' పాలస్తీనాకు సంకేతంగా చక్కర్లు కొడుతున్నది. ఇలా, ఎన్నో పోషకాలతో నిండిన తర్బూజ చరిత్రపైనా తనదైన ముద్ర వేసింది.

## అనేక పోషకాలు

**తర్బూజలో 92 శాతం నీరే ఉంటుంది. పండుగా తిన్నా, జూస్ తాగినా తాజాదనాన్ని, ఉత్తేజాన్ని ఇస్తుంది.**

**విటమిన్–ఎ, సి పుష్కలంగా ఉంటాయి. రోగ నిరోధక శక్తిని, కంటిచూపును మెరుగుపరుస్తాయి. మంచి పోషణను అందిస్తాయి.**

**ఇందులో ఉండే లైకోపీన్ ఆరోగ్యకర కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. రక్తపోటును అదుపులో ఉంచుతుంది.**


**తియ్యగా ఉన్నప్పటికీ తర్బూజలో క్యాలరీలు, కొవ్వులు తక్కువ. కాబట్టి బరువు, ఇతర సమస్యలను పట్టించుకోకుండా తినేయొచ్చు.**

**జీర్ణవ్యవస్థకు మేలుచేస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది.**

**హైడ్రేటింగ్ గుణాలు ఉంటాయి కాబట్టి, తర్బూజ చర్మం ఆరోగ్యానికి ఎంతో మంచిది.**

**కొన్ని అధ్యయనాలు ఇది క్యాన్సర్‌ను నివారించగలదని పేర్కొన్నాయి. తర్బూజ శక్తి సామర్థ్యాలపై మరిన్ని అధ్యయనాలు జరుగుతున్నాయి.**

# ఈ ఆహారంతో ఫ్యాటీ లివర్ ముప్పునకు చెక్



ఆధునిక జీవనశైలితో మద్యం సేవించే వారితో పాటు మద్యం తీసుకోని వారిలోనూ (నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్) ఫ్యాటీ లివర్ సమస్య పెరుగుతుండటం ఆందోళన రేకెత్తిస్తోంది. లివర్‌లో అధికంగా కొవ్వు పేరుకుపోవడం ద్వారా ఈ సమస్య ఉత్పన్నమవుతుంది. ఈ పరిస్థితి నివారించడం, నియంత్రించడంలో ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది.

ఫ్యాటీ లివర్ వ్యాధి ముప్పును తగ్గించేందుకు ఆరోగ్యకర ఆహారాన్ని జీవనశైలిలో భాగం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ ఆహారంలో ముఖ్యంగా పాలకూర వంటి యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సీ వంటి విటమిన్స్, మెగ్నీషియం వంటి మినరల్స్ అధికంగా ఉండే ఆకుకూరలు అధికంగా తీసుకోవాలి.

ఇవి లివర్‌లో ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించడంతో పాటు శరీరంలో ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను నియంత్రిస్తాయి. ఇక ఒమేగా 3 ఫ్యాటీ ఆమ్లాలు అధికంగా ఉండే సాల్మన్, మాకెరెల్, సార్డినెస్ వంటి ఫ్యాటీ ఫిష్‌లు లివర్‌లో ఫ్యాట్ లెవెల్స్, ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. ఒమెగా 3 ఆమ్లాలు గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి. ఇక ఒలెరుపిన్ వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉండే ఎక్స్‌ట్రా వర్జిన్ ఆలివ్ ఆయిల్ కూడా లివర్ ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. ఇక ఈ పది ఆహారాలను డిన్నర్‌లో తీసుకోవడం ద్వారా ఫ్యాటీ లివర్‌ను నియంత్రించవచ్చు..

**ఆకుకూరలు ఫ్యాటీ ఫిష్ ఆలివ్ ఆయిల్ నట్స్, సీడ్స్ అవకాడో వెల్లుల్లి బెర్రీస్‌జి గ్రీన్ టీ పసుపు తృణధాన్యాలు**

# ఫోలేట్.. తీసుకుంటున్నారా?

ఫోలేట్‌ను విటమిన్ బి9 అని కూడా పిలుస్తారు. రోజువారీ పనులు, గర్భిణిగా ఉన్న సమయంలో పిండం అభివృద్ధిచెందడంలో, తల్లి రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిలు తగినమోతాదులో ఉండటంలో ఫోలేట్ కీలకపాత్ర పోషిస్తుంది. ఇది తక్కువగా ఉంటే నాడులకు సంబంధించిన రుగ్మతలు వస్తాయి. మెదడు పనితీరు మందగిస్తుంది. ఫోలేట్ వివిధ ఆహార పదార్థాల నుంచి సహజంగానే లభిస్తుంది. ఇక విటమిన్ సప్లిమెంట్లు, ఫోర్టిఫైడ్ ఆహారాల్లో మాత్రం దీన్ని ఫోలిక్ యాసిడ్ రూపంలో జతచేస్తారు. అయితే, సహజమైన ఫోలేట్‌లా కృత్రిమ ఫోలిక్ యాసిడ్ శరీరంలో కలిసిపోదని కొందరి అభిప్రాయం.

కాబట్టి మనం తినే ఆహారంలోనే ఫోలేట్ ఎక్కువగా ఉన్నవాటిని ఎంచుకోవడం మంచిది. పాలకూర, తోటకూర, అవకాడో, పచ్చిబటాణీలు, బ్రసెల్స్ స్ప్రౌట్స్, బ్రకోలి, ఆవకూర, టమాటాలు, నారింజ, పల్లీలు, అంగూర్లు, బొప్పడి, అరటి పండ్లు, పచ్చసొనతో కూడిన గుడ్లు, జంతు మాంసంలో తినదగిన అవయవాలు (ఆర్గాన్ మీట్స్)



మొదలైన వాటిలో ఫోలేట్ దొరుకుతుంది. అయితే సేంద్రియమైనవి, హానికరమైన పురుగుమందుల అవశేషాలు లేని పదార్థాలు ఎంచుకోవాల్సి ఉంటుంది.

# చిన్న మిల్లర్లు పేనుకుంటున్న ఉరితాళ్లు!?






చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

- రాష్ట్ర నాయకుల్లారా ఇప్పటికైనా సిగ్గుపడండి?
- అసలు డిఫాల్టర్ లు మిల్లర్లా! పాలకులా?
- పాలకులను ప్రశ్నించలేని యూనియన్లు ఎందుకు?
- మహిళా మిల్లర్ ఆత్మహత్యకు కారకులెవరు?

## ఆమె ప్రాణం ఖరీదు.. పెండింగ్ లో వున్న మిల్లింగ్ చార్జీలు కాదా?

- బకాయిల పేరుతో పెరుగుతున్న ఒత్తిళ్ళు?
- చిన్న మిల్లర్ "చితి"కి పోతున్నా యూనియన్ నాయకులు కదలరా?
- 500 మంది కోసం 3000 మందికి ఉరితాళ్లు పేనుతారా?
- ఈ పాపం యూనియన్ నాయకులది కాదా!








మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

- పదేళ్లుగా మిల్లింగ్ ఛార్జీలను చెల్లించని పాలకులది కాదా?






- పదేళ్లుగా మిల్లింగ్ చార్జీలు పాలకులు ఇవ్వకుంటే అడగరా?
- ఎవరి ప్రయోజనాల కోసం నాయకులయ్యారు?
- పెద్ద నాయకుల నిర్లక్షానికి చిన్న మిల్లర్లు ప్రాణం తీసుకోవాలా?
- పదేళ్లుగా ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలపై నోరేత్తరా?
- చిన్న మిల్లర్లను బలి చేస్తారా? వారి ప్రాణాలు మింగేస్తారా?
- గత ప్రభుత్వం చేసిన పాపానికి మిల్లర్లు బలి కావాలా?
- చిన్న మిలర్ల మెడలో డిఫాల్టర్లని బోర్డు వేసి దొంగలను చేస్తారా?

## ప్రాణం తీసుకున్న ఆ "మహిళ మిల్లర్" పాడే మోయడానికి అసలు మీరు ఎలా అర్హులవుతారు?

- రాష్ట్ర నాయకుల స్వార్థానికి పాడేనెక్కుతున్న మిల్లర్లు?
- బకాయిలు చెల్లిస్తే ఆమె ప్రాణం తెచ్చిస్తారా?
- కేసులు నమోదు చేస్తామనే అధికారులకు వాస్తవాలు తెలుసా?
- నాయకుల లెక్కల్లోని బొక్కలే చిన్న మిల్లర్ల పాలిట శాపాలు!
- మిల్లర్లకు ప్రభుత్వం చెల్లించాల్సిన మిల్లింగ్ బకాయిలు ఎప్పుడైనా చూసుకున్నారా?
- వారిని నాయకులుగా ఎంచుకోవడానికి మిల్లర్లకు బుద్ధి లేదా?
- మిల్లర్లకు ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలను ఇప్పించలేని దౌర్భాగ్య స్థితిలో నాయకులు?
- ప్రభుత్వం ఇచ్చిన వడ్లను మాయం చేసిన గజదొంగలు ఎవరు?
- నాయకుల బకాయిల బండారాలు బయట పడతాయానే నోరు మూసుకున్నారా?
- మిల్లు లేని వాడు మిల్లర్ల నాయకుడా?
- మిల్లు కిరాయికి ఇచ్చినవాడు అధ్యక్షుడై మిల్లర్ల హక్కులు కాపాడతాడా?

హైదరాబాద్, నేటిధాత్రి:

సీత కష్టం సీతది..పీత కష్టం పీతది అని సామెత. అలాంటివే కొంత మంది చిన్న మిల్లర్ల పరిస్థితి. పైన పటారం లోన లొటారంలా వుంది. తెలంగాణలోని చిన్న మిల్లర్ల జీవితాలు పైకి కనిపించేంత గొప్పగా ఏమీ వుండవు. పైన సిల్క్ షర్టు వేసుకున్నా, లోపల చిరిగిన బనియన్ వెక్కిరిస్తూనే వుంటుంది. అది పైకి కనిపించనట్లే, చిన్న మిల్లర్లు ఎదుర్కొనే కష్టాలు ఎవరికీ కనిపించేవి కాదు. సహజంగా మిల్లర్లు అనగానే ధనవంతులు, భవంతులు, ఆడంబరాలు అని అందరూ అనుకుంటారు. కాని వాళ్లుపడే వేదన, కష్టం ఎవరికీ చెప్పుకోరు. ఎవరికి చెప్పుకున్నా తీరేవి కాదు. అందుకే వారి కష్టం, నష్టం ఎవరికీ చెప్పుకోరు. అందుకే తెలంగాణలోని చిన్న మిల్లర్లు చితికిపోతున్నారు. నలిగిపోతున్నారు. నానా తంటాలు పడుతున్నారు. యాతన పడుతున్నారు. గట్టెక్కే మార్గం లేక కొంత మంది ఉరితాళ్లు పేనుకుంటున్నారు. పరువు కోసం జీవితాలను త్యాగం చేసుకుంటున్నారు. అలాంటి ఘటనే ఇటీవల కరీంనగర్ జిల్లాలో జరిగింది. వారికి శత్రువులు ఎవరో కాదు. మర్రిచెట్టులా పాతుకుపోయిన పెద్ద మిల్లర్లు, కనికరం చూపని పాలకుల మూలంగా చిన్న మిల్లర్ల జీవితాలు ఆగమౌతున్నాయి. ఊపిరి తీసుకోలేనంత కష్టం వెళ్లదీస్తున్నారు. దినదిన గండంగా బతుకుతున్నారు. ఇటీవల ఓ మహిళా మిల్లర్ల ఆ కష్టాలను నుంచి బైటపడే మార్గం కనిపించక తనవు చాలించింది. అంటే పరిస్థితి ఎంత దారుణంగా వుందో అర్థం చేసుకోవచ్చు. వాళ్లు చేసిన పాపం లేదు. మోసం లేదు. కాని జీవితాలు బలి చేసుకోవాల్సి వస్తోంది. బలన్మరణాలను కోరుకోవాల్సి వస్తోంది. ప్రాణం తీసుకునేంత పుట్టెడు దుఖం కడుపులో వుంటే తప్ప ఎవరూ అంతటి కఠినమైన నిర్ణయం తీసుకోలేరు. ఎందుకంటే చిన్న మిల్లర్ల గోస చూసేవారు లేరు. వారి గోడు వినిపించుకునే వారు లేరు. వారిని పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. అంతటి దౌర్భాగ్య స్థితిలో బతుకులీడుస్తున్నారు. వింటేనే కన్నీళ్లు ఆగడం లేదు. అలాంటి నరకం అనుభవిస్తున్న వారి జీవితాలు ఎంత ఆగమ్య గోచరంగా వున్నాయో అర్థం చేసుకోవచ్చు. ఇంతకీ వారు చేసిన పాపం ఏమిటి? గత పది సంవత్సరాల కాలంగా ప్రభుత్వం నుంచి రావాల్సిన మిల్లింగ్, ట్రాన్స్‌పోర్టు ఇలా కొన్ని రకాల చార్జీలు అందడం లేదు. ఇదిగో వస్తాయి..అదిగో వస్తాయని పది సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చే వడ్లను తీసుకొని మిల్లింగ్ చేస్తున్నారు. ప్రభుత్వానికి అందిస్తున్నారు. కాని వారికి రావాల్సిన చార్జీలు మాత్రం అందడం లేదు. అందుకే వారు ఆ చార్జీల కోసం చకోర పక్షులుగా ఎదురుచూస్తున్నారు. రెండేళ్ల క్రితం ప్రభుత్వం మారింది. ఇప్పటి ప్రభుత్వమైనా తమను ఆదుకుంటుంది. తమకు రావాల్సిన బకాయి చార్జీలు వస్తాయని చిన్న మిల్లర్లు ఆశగా ఎదురుచూస్తున్నారు. అయినా వాటి జాడ లేదు. చార్జీలు వచ్చింది లేదు. వస్తాయన్న నమ్మకం ఇప్పట్లో కనిపించడం లేదు. పైగా చిన్న మిల్లర్లు కొన్ని సార్లు తప్పని పరిస్తితుల్లో ప్రభుత్వానికి పెట్టాల్సిన బియ్యం పెట్టలేకపోయారు. ప్రభుత్వం నుంచి చార్జీలు రాపోవడంతో వాళ్లు అప్పులు చేశారు. ఆ అప్పులకు వడ్డీలు చెల్లించుకునే స్థితి కూడా లేకపోవడంతో అప్పులు ఇచ్చిన వారితో వేధింపులు పెరుగుతున్న తరుణంలో ప్రభ్వుతం ఇచ్చిన వడ్లకు సరిపడ ధాన్యం పెట్టలేకపోయారు. ఇదొక్కటే మిల్లర్లు చేసిన పొరపాటు. ఆ పొరపాటు కూడా గ్రహపాటు అవుతుందని మిల్లర్లు అనుకోలేదు. ఎందుకంటే ప్రభుత్వానికి వున్న ధాన్యం బకాయిలు ఎప్పటికైనా చెల్లించాల్సిందే. అయితే ఆ బకాయిలుపై కూడా ప్రభుత్వం 25శాతం అదనపు సుంకం విధించడంతో చిన్న మిల్లర్లు లబో దిబో మంటున్నారు. మూలిగే నక్క మీద తాటి పండు పడ్డట్లు ఓ వైపు తమకు రావాల్సిన మిల్లింగ్ ఇతర చార్జీలు ఇవ్వడం లేదు. పైగా తామ బకాయిలు చెల్లించమంటూ అధికారులు వేదిస్తున్నారు. కేసులు నమోదు చేస్తామంటున్నారు. జైలు పాలు చేస్తామంటున్నారు. ఆస్థులు జప్తు చేస్తామంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వారికి దారి కనిపించడం లేదు. ఇటీవల నల్లగొండ జిల్లాలో పోలీసులు ఓ మిల్లర్ దంపతులను నేరస్థులను అరెస్టులు చేసి మీడియా ముందు నిలబెట్టినట్లు నిలబెట్టడంతో కరీంనగర్ జిల్లాకు చెందిన ఓ మహిళా మిల్లర్ మనస్తాపానికి గురయ్యారు. తమ పరిస్థితి కూడా అలాగే వుంటుందేమో అని భయపడ్డారు. ఇంత బతుకు బతికి, దొంగలుగా, నేరస్థులుగా నిలబడాల్సి వస్తుందా? అని తనలో తానే కుమిలిపోతూ ఆత్మహత్యకు పాల్పడ్డారు. దాంతో చిన్న మిల్లర్లందరూ ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. తమ వంతు కూడా అలాగే వస్తుందా అని భయపడుతున్నారు. ఇందుకు కారకులు పాలకులు కాదా? అది ఎవరైనా సరే గత పాలకులు ఎనమిది సంవత్సరాల పాటు బకాయి చార్జీలు చెల్లించలేదు. ఈ పాలకులు వచ్చి రెండేళ్లయినా వాటిని విడుదల చేయడం లేదు. దాంతో చిన్న మిల్లర్లంతా దిగులుపడుతున్నారు. బిక్కు బిక్కుమంటూ బతుకుతున్నారు. ప్రభుత్వ పెద్దలు చిన్న మిల్లర్ల వున్న బకాయిలు మాత్రమే చూస్తున్నారు. కాని మిల్లర్లకు ఇవ్వాల్సిన బకాయిల మీద దృష్టిపెట్టడం లేదు. వాళ్ల బకాయిలు క్లియర్ చేస్తామని మాట ఇవ్వడం లేదు. ప్రభుత్వం ఇచ్చేదాని గురించి మాట్లాడకుండా, ప్రభుత్వానికి మిల్లర్లు ఇచ్చే దాని గురించే ప్రస్తావిస్తున్నారు. అదికారులు బెదిరిస్తున్నారు. తెలంగాణలో చిన్న మిల్లర్లు సుమారు 3000 మంది వుంటారు. ఆ 3000 మంది పరిస్థితి ఇదే విదంగా వుంది. వీళ్లను డిఫాల్డ్ మిల్లర్లు ముద్ర వేశారు. వారిని దొంగలుగా సమాజం చూపించే స్థితికి తెచ్చారు. కాని అసలు డిఫాల్టర్లు వీళ్లు కాదు. వీళ్ల బకాయిలు ప్రభుత్వానికి పెద్ద సమస్య కాదు. కాని మొత్తం 3500 మంది మిల్లర్లలో 500 మంది బడా మిల్లర్లు వున్నారు. అసలైన డిఫాల్డ్ మిల్లర్లంతా ఈ 500 మందిలోనే ఎక్కువగా వున్నారు. ఈ 500 మంది పెద్ద మిల్లర్లలో ఓ పది మంది మిల్లర్ల వున్న బకాయిల మొత్తంకూడా ఈ 3000 మంది చిన్న మిల్లర్ల బకాయిలు. చిన్న మిల్లర్ల సంఖ్య ఎక్కువగా వున్నప్పటికీ వారు చెల్లించే బకాయిలు వడ్లలో తాలంత కాదు. కాని తక్కువ మంది వున్న బడా మిల్లర్ల బకాయిలు కొండత. ప్రభుత్వ పెద్దలు, అదికారులు ఆ బడా మిల్లర్ల జోలికి వెళ్లరు. వారి బకాయిల ఊసెత్తరు. ఆ బడా మిల్లర్లు తప్పించుకునేందుకు ఈ చిన్న మిల్లర్లను ఎరగా వేస్తుంటారు. చిన్న మిల్లర్లను చిదిమేస్తున్నారు. వాళ్ల జీవితాలతో ఆడుకుంటున్నారు. ఈ చిన్న మిల్లర్ల నాయకులు కూడా బడా మిల్లర్ల యజమానులే. ఈ చిన్న మిల్లర్ల పేరు చెప్పి రాజకీయం చేసే వాళ్లే.. ఈ చిన్న మిల్లర్ల సమస్యను ప్రబుత్వ పెద్దల దృష్టికి తీసుకుపోరు. ప్రబుత్వం చిన్న మిల్లర్లను వేదిస్తుంటే చోద్యం చూస్తుంటారు. తమ మీదికి అదికారులు రాకుండా మాత్రం చూసుకుంటారు. దాంతో చిన్న మిల్లర్లే అదికారులకు టార్గెట్ అవుతున్నారు. ప్రభుత్వ ఆదేశాలంటూ చిన్న మిల్లర్ల మీద పడుతున్నారు. యూనియన్ నాయకులుగా చెలామణి అవుతున్న వాళ్లు కనీసం ఒక్క శాతం చిన్న మిల్లర్ల కోసం పనిచేసినా వారికి ఈ కష్టాలు వచ్చేవి కాదు. పేరుకు మాత్రం మిల్లర్ల యూనియన్ అసోసియేషన్లకు నాయకులు. కాని చిన్న మిల్లర్ల సమస్యలు పట్టించుకోరు. చిన్న మిల్లర్లకు రావాల్సిన మిల్లింగ్ చార్జీలు ఇప్పించరు. తమ తోటి మిల్లర్ల సమస్యలు పరిష్కారం కోసం కృషి చేయని నాయకులు ఎందకు? పాలకుల దృష్టికి చిన్న మిల్లర్ల సమస్యలు తీసుకెళ్లలేనప్పుడు ఆ నాయకులకు పదవులు ఎందుకు? ఎవరి ప్రయోజనాల కోసం నాయకులయ్యారు. ఓ మహిళా మిల్లర్ల బలన్మరణానికి గురైతే కూడా పట్టించుకునే తీరిక లేదా? లేక మీకు మనసు కరుగుతలేదా? పెద్ద నాయకుల నిర్లక్ష్యానికి చిన్న మిల్లర్లు ప్రాణాలు తీసుకోవాలా? ప్రబుత్వం నుంచి చిన్న మిల్లర్లకు రావాల్సిన బకాయిలపై నాయకులు నోరెత్తరా? చిన్న మిల్లర్లను బలి చేస్తారా? వారి ప్రాణాలు మింగేస్తారా? చిన్న చిన్న మిల్లర్లను డిఫాల్లర్లని ముద్రలు వేసి వారిని దొంగలను చేస్తారా? రాష్ట్ర నాయకులు స్వార్థానికి చిన్న మిల్లర్లు ప్రాణాలు బలి చేసుకుంటున్నారు. అయినా మిల్లే లేని వ్యక్తులు మిల్లర్ల యూనియన్‌కు నాయకులు కావడమేమిటి? తన మిల్లును కిరాయికి ఇచ్చిన వ్యక్తి మిల్లర్ల హక్కులు కాపాడుతారన్న నమ్మకమేమిటి? నాయకులుగా అలాంటి వారిని ఎన్నుకునేందుకు చిన్న మిల్లర్లకు కూడా ఇంగితం లేకుండాపోయిందా? ఇప్పుడు సమస్య ఉరితాడులా వేలాడుతుంటే కూడా మిల్లర్లలో చైతన్యం రాదా???

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999